ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి
మంగళవారం | 12 ఆగస్టు , 2025 | పేజీలు :8

## యూరియా కోసం రైతుల తిప్పలు



మెయిన్‌లో...



కలెక్టర్ పమేలా సత్పతి

# పంద్రాగస్టు వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు

**ప్రజాపక్షం/కరీంనగర్:** స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పండుగ వాతావరణంలో అట్టహాసంగా నిర్వహించేలా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో సోమవారం అన్ని శాఖల అధికారులతో పంద్రాగస్టు వేడుకలపై సన్నాహక సమావేశం నిర్వహించారు. చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఆయా శాఖల వారీగా అధికారులకు దిశానిర్దేశం చేశారు. వేదిక, సీటింగ్ ఏర్పాట్లను పక్కాగా చేయాలని, వర్షాలు కురుస్తున్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో వైద్య బృందాన్ని, 108 అంబులెన్స్‌ను వేడుక వద్ద అందుబాటులో ఉంచాలన్నారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా వేడుకలు సజావుగా జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా జిల్లా ప్రగతి నివేదిక రూపొందించాలని ఆదేశించారు. వివిధ శాకల పనితీరును చాటేలా శకటాల ప్రదర్శనతో పాటు స్టాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన వివరాలతో ప్రగతిని ప్రతిబింబించేలా శకటాలు, స్టాల్స్ ఉండాలన్నారు. ప్రోటోకాల్‌ను అనుసరిస్తూ అతిథులకు ఆహ్వానాలు పంపాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తూ వేడుకలు విజయవంతం అయ్యేలా చూడాలన్నారు. అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లు, ఆర్డీవో మహేశ్వర్ ఇతర జిల్లా అధికారులున్నారు.

# ఆరోగ్య సమాజ నిర్మాణమే ప్రభుత్వ ధ్యేయం

రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**ప్రజాపక్షం/ధర్మపురి :** ఆరోగ్య సమాజ నిర్మాణమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని, దీనిలో భాగంగా కోట్లాది నిధులు వెచ్చించి ఆరోగ్య కేంద్రాలలో మౌళిక సదుపాయాలు కల్పిస్తూ వైద్య సేవలు అందిస్తున్నామని ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణంలోని జెడ్పిహెచ్ ప్రభుత్వ పాఠశాలలో సోమవారం నిర్వహించిన జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమంలో మంత్రి అడ్లూరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైద్య అధికారులతో కలిసి విద్యార్థులకు నులిపురుగుల నివారణకై ఆల్బండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. అనంతరం మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇచ్చినట్లయితే అనేక వ్యాధులను దూరంగా ఉంచవచ్చని తెలిపారు. ముఖ్యంగా పిల్లలు ఆటలు ఆడిన తరువాత, మరుగుదొడ్లు ఉపయోగించాక చేతులను సబ్బుతో శుభ్రపరచుకుని భోజనం చేసేలా తల్లిదండ్రులు చిన్నతనం నుండే అవగాహన కల్పించాలని అన్నారు. నులిపురుగుల వ్యాధుల నివారణలో పరిశుభ్రత కీలకమని తెలిపారు. పాఠశాలల్లో విద్యార్థులకు పరిశుభ్రత ప్రాధాన్యం వివరించాలన్నారు. ప్రభుత్వ ద్వారా అందిస్తున్న టీకాలు సకాలంలో వేయించుకోవాలని తెలిపారు. ఆరోగ్యంగా ఉన్నప్పుడే విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి ఏఎంసి చైర్‌పర్సన్ లావణ్య లక్ష్మణ్, దేవస్థానం చైర్మన్ జక్కు రవీందర్, ప్రమోద్ కుమార్, శ్రీనివాస్, శ్రీనివాస్, బి.వాణిశ్రీ, శ్రీనివాస్, దినేష్, రాజేష్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

## రైతులను బలోపేతం చేసే దిశగా పటిష్ట చర్యలు



మంత్రి డి.శ్రీధర్ బాబు

**ప్రజాపక్షం/పెద్దపల్లి:** రైతులను బలోపేతం చేసే దిశగా సంక్షేమ కార్యక్రమాల అమలుతో పాటు అనుబంధ రంగాల అభివృద్ధికి పటిష్ట చర్యలు చేపట్టామని రాష్ట్ర ఐ.టి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కోరారు.సోమవారం మంథని ప్రాంతంలో రాష్ట్ర మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు,జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, కరీంనగర్ డిసిసిబి చైర్మన్ రవీందర్ రావు లతో కలిసి మంథని మండలం చిల్లపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర వేర్ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో 7 కోట్ల రూపాయలతో 5 ఎకరాల స్థలంలో నిర్మిస్తున్న రెండు గోదాములకు, గుంజపడుగు గ్రామంలో 2 కోట్ల 90 లక్షల రూపాయలతో పీఎం కుసుమ్ ద్వారా ప్యాక్స్ ఏర్పాటు చేయనున్న సోలార్ పవర్ ప్లాంట్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మంథని ఆధ్వర్యంలో గుంజపడుగు శివారులో పి.ఎం కుసుమ్ క్రింద 3.5 కోట్ల రూపాయలతో 1 మెగా వాట్ సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ ఏర్పాటు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గ్రీన్ ఎనర్జీ పాలసీలో భాగంగా మన పెద్దపల్లి జిల్లాలో నంది మేడారం, కాల్వ శ్రీరాంపూర్, అప్పన్నపేట, మంథని ప్రాంతాలలో 1 మెగా వాట్ చోప్పున ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ నన్నయ గౌడ్, వెంకన్న, సురేష్, శ్రీనివాస్, తహసిల్దార్, ఎంపిడిఓ, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

**రైతులసంక్షేమానికి సహకార బ్యాంకులో ఉపయోగ పడాలి**

రైతుల సంక్షేమానికి సహకార బ్యాంకులో ఉపయోగ పడాలని రాష్ట్ర ఐ.టి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కోరారు.సోమవారం మంథని ప్రాంతంలో రాష్ట్ర మంత్రి వర్యులు కమాన్ పూర్ మండలంలో 65 లక్షలతో నిర్మించిన నూతన పి.ఎ.సి.ఎస్ (ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం) భవనాన్ని, 79 లక్షలతో నిర్మించిన జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ బ్రాంచ్ భవనాన్ని,డి.సి.సి.బి చైర్మన్ రవీందర్ రావు, జిల్లా కలెక్టర్ శ్రీ హర్ష లతో కలిసి మంత్రి ప్రారంభించారు. జిల్లా సహకార కేంద్రం బ్యాంక్ బ్రాంచ్ నందు డిపాజిటర్లకు, కస్టమర్లకు అన్ని రకాల సౌకర్యాలు ఉండే విధంగా నిర్మించడం జరిగిందని అన్నారు. పేద ప్రజలకు ప్రభుత్వం అందించే సంక్షేమ కార్యక్రమాలను వారికి చేర్చేందుకు బ్యాంకులు ఉపయోగ పడతాయని అన్నారు.రైతుల సంక్షేమం దృష్ట్యా సహకార బ్యాంకులో దోహదపడతాయని అన్నారు. రైతులకు అందుబాటులో ఉండే విధంగా కమాన్ పూర్ మండల కేంద్రం లో సహకార బ్యాంక్ బ్రాంచ్ ఏర్పాటు చేశామని అన్నారు.

## అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలి




కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి స్వీకరించే దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అర్జీలు స్వీకరించారు. ప్రజావాణికి మొత్తం 114 దరఖాస్తులు వచ్చాయి. రెవెన్యూ శాఖకు 36, గృహ నిర్మాణ శాఖకు 26, డీఆర్డీఏ 20, ఉపాధి కల్పన శాఖకు 7, పంచాయితీ, సంక్షేమ శాఖలకు 5 చొప్పున, పౌర సరఫరాల శాఖకు 4, సెస్‌కు 3, ఎస్డీసీ, మున్సిపల్ కమీషనర్ సిరిసిల్ల కు 2 చొప్పున, వ్యవసాయ, వైద్యారోగ్య, విద్యా శాఖ, ఎస్పీ కార్యాలయానికి ఒకటి చొప్పున దరఖాస్తులు వచ్చాయి. కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, డీఆర్డీఓ శేషాద్రి జడ్పీ సీఈవో వినోద్ కుమార్, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజావాణి

**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీ:** ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి సోమవారం ప్రభుత్వం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే పేర్కొన్నారు. సోమవారం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణికి అదనపు కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాలకు తరలివచ్చిన ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను వెంటవెంటనే పరిశీలించి వాటిని పరిష్కరించాలని సూచించారు. ప్రజావాణి ఫిర్యాదులను పెండింగ్‌లో పెట్టవద్దని, వాటికి సంబంధించిన సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని పేర్కొన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి 231 ఫిర్యాదులు వచ్చాయి. వీటిపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. తెలంగాణ యువతకు ప్రభుత్వం కల్పిస్తున్న అత్యాధునిక నైపుణ్య శిక్షణ సంస్థలు (ఏటిసిలు) సంబంధించిన పోస్టర్లను అదనపు కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌వో వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్, అధికారులు న్నారు.



## గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం ఎన్నికలు వెంటనే నిర్వహించాలి

**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీ:** గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం ఎన్నికలు వెంటనే నిర్వహించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర గొర్రె మేకల పెంపకం వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షుడు చిగుర్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణిలో అదనపు కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ గొర్రెలకు సీజనల్ వ్యాధులైన కాలుకుంటుడు, బ్లూటంగ్, నట్టల నివారణకు టీకాలు, మందులు, నివారణ అరికట్టుటకు పశుసంవర్ధక శాఖ ద్వారా అవగాహన చేపట్టాలన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా 7 జిల్లాలుగా ఏర్పడగా ప్రాథమిక గొర్రెల పెంపకం దారుల సహకార సంఘాల ఎన్నికలు వెంటనే నిర్వహించి గొర్రెల పెంపకం వృత్తి దారుల సహకార సంఘాలను అభివృద్ధి చేయాలన్నారు. నూతనంగా ఏర్పడిన కరీంనగర్ జిల్లాలోని 243 సహకార సంఘాలకు 131 మాత్రమే ఎన్నికలు జరిగాయని, మిగతా సంఘాలలోనూ ఎన్నికలు నిర్వహించాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక గొర్రెల పెంపకందారుల సహకార సంఘాలను బలోపేతం చేయాలని కోరారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు కటికరెడ్డి బుచ్చన్న యాదవ్, రాష్ట్ర కార్యదర్శి ఐలయ్య, కురుమ జిల్లా ఉపాధ్యక్షులు కర్ర శ్రీనివాస్, కురుమ జిల్లా కార్యదర్శి జంగా కొమురయ్య యాదవ్, మండల అధ్యక్షుడు చిగుర్ల కొమురయ్య, కురుమ ఒరుగల తిరుపతి, కురుమ రాజు యాదవ్, తదితరులున్నారు.



## వ్యాసరచన పోటీల్లో ప్రతిభ చాటిన సరస్వతి విద్యార్థులు

**ప్రజాపక్షం/రామడుగు:** టాటా కన్సల్టెన్సీ నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో మండలంలోని వెలిచాల సరస్వతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటారు. స్వీయ ఆధారిత భారతదేశాన్ని నిర్మించడానికి నేను చేసే ఐదు పనులు అనే అంశంపై సోమవారం నిర్వహించిన పోటీల్లో 199 మంది విద్యార్థులు పాల్గొన్నారు. జూనియర్ విభాగంలో తొంటి రిషిత గోల్డ్, కంకణాల సాక్షర సిల్వర్, పెద్ది సిరి బ్రాంజ్, సీనియర్ విభాగంలో దైవాల రాము గోల్డ్, జంగిలి శివాని సిల్వర్, పూదరి అశ్విత్ బ్రాంజ్ మెడల్ సర్టిఫికెట్ పొందారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరెస్పాండెంట్ ఉప్పుల శ్రీనివాస్, కో కరెస్పాండెంట్ ఉప్పుల సత్యం, టిసిఎస్ ప్రతినిధి పాల్గొన్నారు.

## ఎస్‌సి కమ్యూనిటీ హాల్ పూర్తి చేయాలని ఎమ్మెల్యేకు వినతి

**ప్రజాపక్షం/చొప్పదండి:** చొప్పదండి మండల కేంద్రంలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్ పూర్తి చేయుటకు మిగిలి ఉన్న పనులకు నిధులు మంజూరు చేయాలని అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షుడు వడ్లూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు వినతిపత్రం సమర్పించారు. కమ్యూనిటీ హాలులో మిగిలి ఉన్న పనులకు నిధులు మంజూరుకు ఎమ్మెల్యే సత్యం సహకారం అందిస్తానని హామీ ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు కదిరి గంగరాజు, అరవింద్, మహేష్, దినేష్, తోడేటి రత్నం, కల్లెపల్లి కనకయ్య, కనకం శ్రీనివాస్, కొత్తూరి ప్రేమ్ కుమార్‌లు పాల్గొన్నారు.

## కబ్జాకు గురైన ఎస్సారెస్పి భూములను కాపాడాలి

**ప్రజాపక్షం/ముత్తారం :** కబ్జాకు గురవుతున్న ఎస్సారెస్పీ కాలువల భూములను కాపాడాలని కోరుతూ మండల తహశీల్దార్, ఇరిగేషన్ అధికారులకు రైతులు వినతిపత్రం అందించారు. పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంలో ఎస్సారెస్పీ కాలువను కొందరు రైతులు యదేచ్ఛగా కబ్జా చేసి నాటు చేశారు. మండల కేంద్రంలోని తాహశీల్దార్ కార్యాలయం నుండి మానేరు వరకు ఉన్న ఎస్సారెస్పీ కెనాల్ కాలువలను కొంతమంది అక్రమార్కులు పూర్తిగా పూడ్చి యదేచ్ఛగా అక్రమంగా కబ్జా చేస్తూ.. ఎస్సారెస్పీ కాలువల అనవాళ్లు లేకుండా చేస్తూ సాగుభూములుగా మార్చారు. ఇప్పటికైనా ఎస్సారెస్పీ భూములను కబ్జా చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని కెనాల్ కాల్వ భూములను కాపాడాలని వినతిపత్రంలో కోరారు. వినతి పత్రం అందించిన వారిలో రైతులు లింగామూర్తి, మల్లయ్య, స్వరూప, శంకరయ్య, ఓదెలు, కొండయ్య, మహేందర్, రఘు రవీందర్, తోపాటు మరి కొంతమంది రైతులు పాల్గొన్నారు.

## గంగాధరలో పోలీసులు కార్డన్ సెర్చ్

**ప్రజాపక్షం/గంగాధర:** పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గంగాధర పోలీసు స్టేషన్ పరిధిలోని మధురానగర్‌లో కరీంనగర్ రూరల్ ఇంచార్జి అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎస్.వెంకటస్వామి ఆధ్వర్యంలో సోమవారం తెల్లవారుజామున పోలీసులు విస్తృతంగా కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. పాత నేరస్తులు అద్దె ఇళ్లలో నివసిస్తున్నారా? అనే అంశంపై ప్రత్యేక దృష్టి సారించి తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో సరైన ధృవపత్రాలు లేని 94 వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. వీటిలో 91 మోటార్ సైకిళ్లు 1 ఆటో రిక్షా, 1 కారు, 1 ట్రాక్టర్ ఉన్నాయి. స్థానిక ప్రజలకు సైబర్ నేరాలు, వాటి నివారణ మార్గాలపై పోలీసు అధికారులు అవగాహన కల్పించారు. చట్టవ్యతిరేక , అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ హెచ్చరించారు. సమాచారం ఉంటే వెంటనే డయల్ 100, స్థానిక పోలీసులకు తెలియజేయాలని సూచించారు. ఈ సందర్భంగా డ్రగ్ రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతిజ్ఞ చేశారు. చొప్పదండి సిఐ ప్రదీప్ కుమార్, సిఐలు శ్రీలత, బి.కోటేశ్వర్ రావు, బి.సదన్ కుమార్, కె.సంజీవ్, గంగాధర ఎస్సై బి.వంశీకృష్ణ, ఎస్సైలు జి.నరేంద్ర రెడ్డి, ఆంటి నార్కోటిక్ బ్యూరో వి.పుల్లయ్య, కె.రాజు, టి.నరేష్, పోలీస్ సిబ్బంది, స్థానికులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## నూతన సంఘాల ఏర్పాటులో కరీంనగర్ జిల్లా ఆదర్శంగా నిలవాలి

**ప్రజాపక్షం/కరీంనగర్:** అర్హులైన మహిళలు, వృద్ధ మహిళలు, దివ్యాంగులు కిషోర బాలికలను నూతనంగా స్వయం సహాయక సంఘాలలో చేర్పించాలని , ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పిలుపునిచ్చారు. మహిళలను, వృద్ధులు, దివ్యాంగులు, కిషోర బాలికలను సంఘాలలో చేర్పించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో కలెక్టర్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో డిపిఎంలు, ఏపిఎంలు, సిసిలు, మండల సమాఖ్య పతాధికారులకు అవగాహన, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా కలెక్టర్ హాజరై మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో సంఘాలలో లేని వారిని గుర్తించుటకు సర్వే చేయాలని సూచించారు. ఈ సర్వే ఆధారంగా మహిళలను కొత్త సంఘాలుగా లేదా పాత సంఘాలలో చేర్పించడం, సదరం జాబితా, చేయూత పెన్షన్ జాబితా ఆధారంగా 60 సంవత్సరాల పైబడిన అర్హత గల వారితో వృద్ధుల సంఘాలను, దివ్యాంగులతో దివ్యాంగుల సంఘాల ఏర్పాటు చేయాలని సూచించారు. 15 నుంచి 18 సంవత్సరాల బాలికలతో కిషోర బాలికలతో సంఘాల ఏర్పాటును ఈ నెల చివరి తేదీలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. నిరక్షరాస్యులైన వారిని సర్వే ద్వారా గుర్తించి వారి వివరాలను ullas app లో నమోదు చేయించడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థాయిలో ఉన్న జిల్లాను ప్రథమ స్థాయిలోకి తీసుకురావాలని తెలిపారు. తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా సర్వే ఆధారంగా అర్హత గల వారితో రిజిస్ట్రేషన్ ఎస్ఎస్సీ, ఇంటర్ చదివేలా ప్రోత్సహించి వారితో రిజిస్ట్రేషన్ అడ్మిషన్ తీసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డివో వి.శ్రీధర్, జె.రవి కుమార్, అదనపు జిల్లా కలెక్టర్ గ్రామీణాభివృద్ధి అధికారి, డిపిఎంలు, ఏపిఎంలు, సిసిలు, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు, మండల సమాఖ్య పతాధికారులు పాల్గొన్నారు.



## పాఠశాలలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు

**ప్రజాపక్షం/వీణవంక:** జాతీయ నులిపురుగుల నిర్మూల దినోత్సవ సందర్భంగా సోమవారం వీణవంక మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో 1 19 సంవత్సరాల లోపు పిల్లలందరికీ నులిపురుగుల నివారణ అల్బెండజోల్ మాత్రలు వేశారు. 1 2 ఏళ్ల గల అంగన్‌వాడీ చిన్నారులకు సగం మాత్రను పొడి చేసి నీటిలో కలిపి తాగించారు. 23 ఏళ్ల పిల్లలకు ఒక మాత్రను పొడిచేసి నీటిలో కలిపి వేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మెయిజ్ బేగ్, వైద్య సిబ్బంది మేఘన, రాజేశ్వరి, శ్రీనివాస్‌రెడ్డి, సాధన, లత పాల్గొన్నారు.

## ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాలలో ఎస్‌ఎపి ప్రోగ్రాం ప్రారంభం

**ప్రజాపక్షం/కరీంనగర్:** కరీంనగర్ బొమ్మకల్‌లోని ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాలలో ఎడ్యునేట్ ఫౌండేషన్ ద్వారా ఎస్‌ఏపి ప్రోగ్రాంను ప్రాజెక్ట్ మేనేజర్ అఫ్సర్ పాషా , ప్రోగ్రాం మేనేజర్ దేవీసేన్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఎడ్యునేట్ ఫౌండేషన్ ద్వారా ఎస్‌ఏపి స్పాన్సర్‌షిప్‌తో అందించే ఈ కోర్సును ఎంబిఏ విద్యార్థులకు ఉచితంగా ఇవ్వడంతో పాటు గ్లోబల్ సర్టిఫికేషన్ ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, మెరుగైన నైపుణ్యాన్ని పొంది ఉద్యోగాలు సాధించాలని కోరారు. కార్యక్రమంలో ట్రినిటీ విద్యాసంస్థల ఫౌండర్ చైర్మన్ దాసరి మనోహర్ రెడ్డి, చైర్మన్ ప్రశాంత్ రెడ్డి, ఎడ్యునేట్ ప్రతినిధి అఫ్సార్ పాషా, దేవి సేన్, ప్రిన్సిపాల్ డా.నాగేంద్ర సింగ్, ఏవో డి.రాజశేఖర్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ పి.కిషోర్, ఎంబిఏ హెచ్‌వోడి , టిపివో, డా.ప్రవీణ్ కుమార్ , డా.సంతోష్, డి.రజిత రెడ్డి, ఎండి ఇలియాస్ అలీ, ఎండి అజారుద్దీన్, పి.సుప్రియలు పాల్గొన్నారు.

## లైసెన్స్ లేకుండా నడుపుతున్న మిల్లులు, సీడ్‌ప్లాంట్‌లపై ఫిర్యాదు

**ప్రజాపక్షం/శంకరపట్నం:** శంకరపట్నం మండలంలోని లైసెన్స్ లేకుండా నిర్వహిస్తున్న రైస్ మిల్లులు, సీడ్ ప్లాంట్లపై హుజురాబాద్ మార్కెట్ కమిటీ కార్యదర్శి అశోక్ స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. శంకరపట్నంలో లైసెన్స్ లేకుండా నిర్వహిస్తున్న సీడ్ ప్లాంట్లు రైస్‌మిల్లులకు పలుమార్లు షోకాజ్ నోటీసులు పంపించినా వారు పట్టించుకోకపోవడంతో ఉన్నతాధికారుల ఆదేశం మేరకు మండలంలోని వివిధ సీడ్ ప్లాంట్ల రైస్‌మిల్లులపై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. విఘ్నేశ్వరా రైస్‌మిల్, ఎస్‌వి ఇండస్ట్రీస్, రాజరాజేశ్వర తాడికల్, రామలక్ష్మణ్ లింగాపూర్, లక్ష్మీ గణపతి కరీంపేట, రాజరాజేశ్వర ఆముదాలపల్లి, పద్మావతి సీడ్స్ మొలంగూర్, పాటూర్ సీడ్స్ కేశవపట్నం, లక్ష్మీ మొలంగూర్, మల్లికార్జున కరీంపేట, శ్రీరామ అంబాలపూర్, సంబంధిత వ్యాపారస్తులపై మార్కెట్ చట్ట ప్రకారంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు ఎన్నికలపై అవగాహన

**ప్రజాపక్షం/రామడుగు:** మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు ఎన్నికలపై అవగాహన కల్పించేందుకు సోమవారం మాక్ పోలింగ్ నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటు హక్కు విలువ, ఓటు హక్కును వినియోగించే విధానంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎన్నికలలో ఆరవ తరగతి నుంచి ఇంటర్మీడియట్ విద్యార్థుల వరకు ఓటు హక్కును వినియోగించుకుని పాఠశాలకు సంబంధించిన కెప్టెన్లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఆడెపు మనోజ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ రమేష్, ఉపాధ్యాయులు శ్రీకాంత్, సంధ్య, హరిప్రసాద్, అశోక్ తదితరులున్నారు.

## పరామర్శ

**ప్రజాపక్షం/ముత్తారం :** రామగిరి మండలం బేగంపేట చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దాసరి శివ రోడ్డు ప్రమాదంలో ఇటీవల గాయపడగా వారిని సోమవారం కమాన్ పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు పరామర్శించి శివ ఆరోగ్య వివరాలు తెలుసుకున్నారు.మార్కెట్ కమిటీ చైర్మన్ వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

# చిన్నారులకు నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ

**ప్రజాపక్షం/ముత్తారం :** జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా సోమవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న ఆదేశాల మేరకు మండల వైద్యాధికారి అమరేందర్ రావు ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంతో పాటు మండల వ్యాప్తంగా ఉన్న గ్రామాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో, కళాశాలలో, అంగన్వాడి కేంద్రాల్లోని చిన్నారులకు వైద్య సిబ్బంది నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేశారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు,వైద్య సిబ్బందితో కలిసి డాక్టర్ అమరేందర్ రావు చిన్నారులకు నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలోని చిన్నారులకు నులిపురుగుల మాత్రలు పంపిణీ చేసినట్లు తెలిపారు. మన శరీరంలోని నులిపురుగులను సంపూర్ణంగా నిర్మూలించేందుకు, ఆహారం సంపూర్ణంగా జీర్ణమై ఆరోగ్యంగా ఉండడానికి ఈ మాత్రలు ఉపయోగపడుతాయన్నారు. ఒక సంవత్సరం నుండి19 సంవత్సరాలలోపు విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు అందజేసినట్లు పేర్కొన్నారు.



ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లతో పాటు చిన్నారులు పాల్గొన్నారు.

## రోడ్లపై మెట్లు.. ఇరుకుగా మారుతున్న రోడ్లు

### జిల్లా కలెక్టర్‌కు గ్రామస్తుల ఫిర్యాదు



**ప్రజాపక్షం/ఎడపల్లి:** ఎడపల్లి మండలంలోని మంగల్పహాడ్ గ్రామంలో గల పలు వీధుల్లో కొంత మంది రోడ్లను ఆక్రమించుకొని నిర్మాణాలు చేపదుతున్నారని రోడ్డుకు ఇరువైపులా ఉన్న గృహ నిర్మాణదారులు రోడ్డు సగం వరకు ఆక్రమించి ర్యాంపులు (మెట్లు) నిర్మిస్తున్నారని ఆరోపిస్తూ గ్రామస్తులు సోమవారం కలెక్టరేట్‌లోని ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. గ్రామంలో రోడ్లను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టడం నిబంధనలకు పూర్తి విరుద్ధమని ఫలితంగా ఆయా వీధులు ఇరుకుగా మారి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని గ్రామస్తులు వాపోతున్నారు. ర్యాంపు ఉన్న ఇంటిని దాటి కారు లాంటి వాహనం వెళ్లాలంటే అతి కష్టం మీద వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందని, ఒక్కోసారి కొన్ని వీధుల్లో ద్విచక్ర వాహనదారులు పడిపోయిన సంఘటనలు కూడా ఉన్నాయని తెలిపారు. ఇలాంటి అక్రమ నిర్మాణాలపై స్థానిక అధికారులు చూస్తున్న మిన్నకుండా ఉండిపోతున్నారని ఆరోపించారు. ఏది ఏమైనా రోడ్డు, పంచాయతీ స్థలాలను పరిరక్షించాల్సిన అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఇలాంటి ఆక్రమణలు జరుగుతున్నాయని వారు ఆరోపిస్తున్నారు. అక్రమ నిర్మాణాలపై అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి ఆక్రమణలకు జరిగినట్లు రుజువైతే అక్రమ నిర్మాణాలను తొలగించాలని కోరుతున్నారు.

## నులిపురుగుల టాబ్లెట్ల సప్లై..

**ప్రజాపక్షం/వేములవాడ టౌన్:** వేములవాడ పట్టణంలోని కృష్ణవేణి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ విద్యా సంస్థల నందు చదువు చున్న విద్యార్థులకు జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం పురస్కరించుకొని సోమవారం రోజు ఒకటి నుండి 19 సంవత్సరంల లోపు పిల్లలకు ప్రభుత్వం వారిచే సప్లై చేయబడుతున్న ఆల్బెండజోల్ (నులి పురుగుల మందు) టాబ్లెట్లను పిల్లలకు అందించడం జరిగినది. ఈ కార్యక్రమానికి పాఠశాల డైరెక్టర్ ఈ సన్నిధి వెంకట కృష్ణ హాజరై పిల్లలకు వారి ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్త లను వివరించారు. ఈ కార్యక్రమానికి ఆశ వర్కర్ రేఖ హాజరై పిల్లలకు టాబ్లెట్లను అందించినారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, పిల్లలు మరియు ప్రిన్సిపల్ పాల్గొన్నారు

## పీరమల్ ఫైనాన్స్ సమీక్ష ఓటిటిలో ప్రసారం




**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీ:** పీరమల్ ఫైనాన్స్ యొక్క సమీక్ష ప్రస్తుతం తెలుగు ప్రజల కోసం జియోహాట్‌స్టార్ , సన్ ఎన్ఎక్స్‌టి వంటి ప్రముఖ ఓటిటిలో ప్రసారం అవుతుందని నిర్వాహకులు తెలిపారు. పీరమల్ ఫైనాన్స్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ జగదీప్ మల్లారెడ్డి మాట్లాడుతూ చిన్న పట్టణాల నుంచి వచ్చిన నైపుణ్యంతో ఎదిగిన స్వీయ నిర్మిత నైపుణ్యంతో ఎదిగిన స్వీయ నిర్మిత వ్యక్తులు తమ పురోగతి పట్ల గర్వపడతారన్నారు. పీరమల్ ఫైనాన్స్ సమీక్ష ఆర్థిక సవాళ్లను ఎదుర్కొంటున్న వినియోగదారుల నిజ జీవిత కథలను సమర్పిస్తూ ఆర్థిక చేరికను ప్రోత్సహించడంలో , దేశవ్యాప్తంగా వ్యక్తులు, చిన్న వ్యాపారులను శక్తివంతం చేయడంలో కంపెనీ అచంచెల నిబద్ధతను హైలెట్ చేస్తుందన్నారు. ఆర్థిక అవగాహనను మరింత చేరువ చేసేందుకు ఈ చొరవ పీరమల్ ఫైనాన్స్ లక్ష్యాన్ని బలోపేతం చేస్తుందని పేర్కొన్నారు. మార్కెటింగ్ హెడ్ అరవింద్ అయ్యర్ మాట్లాడుతూ సమీక్ష కేవలం ఓ సిరీస్ మాత్రమే కాదని, ఇది తమ కష్టమర్లను కాగితపు పనులకు మించి అర్థం చేసుకోవాలనే లోతైన నిబద్ధతకు ప్రతిబింబమన్నారు. ఆర్థిక సాధికరత వైపు మొదటి అడుగు వేసి తమ కలలను నిజం చేసుకునే వ్యక్తుల అసలైన కథలని తెలిపారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలి



**ప్రజాపక్షం/కొత్తపల్లి :** చట్టసభల్లో బిసి బిల్లు ఆమోదం పొంది 42 శాతం బిసిలకు రిజర్వేషన్లు కల్పించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొత్తపల్లి మండలం చింతకుంట బిఆర్ఎస్ కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అధ్యక్షతన సోమవారం బిసి సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ ఈ నెల 14న కరీంనగర్ జిల్లాలో నిర్వహించే బిసి గర్జన కదనభేరికి బిసి శ్రేణులు కలిసిరావాలని పిలుపునిచ్చారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలు చేసి ప్రజలు మభ్యపెట్టిందని, కామారెడ్డి డిక్లరేషన్ పేరుతో మోసం చేసిందని ఆరోపించారు. ప్రతి సంవత్సరం లక్ష కోట్ల బడ్జెట్‌లో బిసిలకు 20 వేల కోట్లు కేటాయించి అభివృద్ధి చేస్తామని చెప్పి ఏ ఒక్క బిసి బిడ్డను ఆదుకున్న పాపాన పోలేదన్నారు. గత ముఖ్యమంత్రులైన ఎన్టీఆర్, వైయస్సార్, కెసిఆర్ బిసి రిజర్వేషన్ల కోసం ప్రయత్నాలు చేశారని, కానీ కేంద్ర ప్రభుత్వం ఒప్పుకోలేదని గుర్తు చేశారు. అసెంబ్లీలో బిసి తీర్మానం పెడితే బిఆర్ఎస్ ఏకగ్రీవంగా ఆమోదించిందన్నారు. రాష్ట్రపతికి బిసి బిల్లు పంపకముందే ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద ధర్నా చేయడం హాస్యాస్పదమన్నారు. సిఎం, మంత్రులు, ఎంపిలు కలిసి రాష్ట్రపతి, ప్రధాన మంత్రి అపాయింట్‌మెంట్ తీసుకుని బిసి రిజర్వేషన్లపై చర్చిస్తే ఫలితం ఉండేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కులగణన తప్పుల తడకగా ఉందన్నారు. మహబూబ్ నగర్ పర్యటలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ బట్టలు ఉతికేవాడిని ఎమ్మెల్యే చేసిన. చేపలు పట్టేవాడిని మంత్రిని చేసిన అని చెప్పడం దురదృష్టకరమన్నారు. అనంతరం మాజీ స్పీకర్ మధుసూదన చారి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ కాలం నుంచి టిఆర్ఎస్ పార్టీకి కరీంనగర్ అండగా నిలిచిందని, బిసిల పోరాటానికి అదే తరహాలో మద్దతు ఇవ్వాలని కోరారు. ఎమ్మెల్యే గంగుల కమలాకర్,మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, శాసనమండలి డిప్యూటీ స్పీకర్ బండ ప్రకాష్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు, మాజీ కౌన్సిల్ చైర్మన్ స్వామి గౌడ్, ప్రవీణ్ కుమార్, సిరిసిల్ల అధ్యక్షులు తోట ఆగయ్య, ఏనుగు రవీందర్‌రెడ్డి, కొత్తపల్లి బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కాసారపు శ్రీనివాస్ గౌడ్ తదితరులున్నారు.

## కేటాయించిన 100 శాతం పెనాల్టీకి గాను 151 శాతం వసూలు




**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** రాజన్న సిరిసిల్ల జిల్లా నుండి 293 వాహన కేసులు నమోదు చేయడం జరిగిందని జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్ తెలిపారు. సోమవారం రాష్ట్ర రవాణా శాఖ కమీషనర్ సురేంద్ర మోహన్ తో రవాణా శాఖ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. నమోదైన కేసుల నుండి రాష్ట్ర రవాణా శాఖ నిర్ణయించిన 64 లక్షల రూపాయలు 100 శాతం గా నియమించారని దీనికి గాను టాక్స్ పెనాల్టీ కాంపౌండింగ్ ఫి ద్వారా మొత్తంగా 96,96,465 టాక్స్ ఫెనాల్టీ రూపేణా 151 శాతంగా వసూలు చేశామని మని తెలిపారు. అలాగే ఇంకా టాక్స్ కట్టని సరుకు రవాణా వాహనాలు, ట్రాక్టర్ ట్రైలర్, ఇతర వాహనాలు 5088 వాహనాలు ఉన్నాయని, ఈ వాహనాలకు స్వతహాగా టాక్స్ కట్టుకుంటే ఎలాంటి పెనాల్టీ లేకుండ కట్టాల్సి ఉంటుందని అన్నారు. రవాణా శాఖ అధికారులు పట్టుకుంటే 200 శాతం ఫైన్ తో కట్టాల్సి ఉంటుందని సూచించారు. సరుకు రవాణా వాహనాలు తప్పని సరిగా భీమా, కాలుష్య నియంత్రణ పత్రాలు వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలతో డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని అన్నారు. 15 సంవత్సరాలు నిండిన ద్విచక్ర వాహనాలు, స్వంత కార్ లు విధిగా గ్రీన్ టాక్స్ వాహన భీమా వాహన కాలుష్య పత్రాలతో మీ స్వంత వాహనాలను పునరుద్దరణ చేసుకోవాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమీక్షలో మోటార్ వాహన తనిఖీ అధికారి వంశీధర్, కార్యాలయ నిర్వాహకురాలు కల్పన తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు కింద పడి వ్యక్తి మృతి



**ప్రజాపక్షం/సారంగాపూర్ :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని పోచమ్మ వాడకు చెందిన పల్లికొండ మహేష్(40) అనే వ్యక్తి పెంబట్ల గ్రామంలోని రాజేందర్ అనే వ్యక్తి ఇంటిలో కేబుల్ వర్క్ చేస్తూ ప్రమాదవశాత్తు కింద పడి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పల్లికొండ మహేష్ పెంబట్ల గ్రామానికి చెందిన రాజేందర్ ఇంటిలో డిష్ వైర్ రిపేర్ చేయుటకు ఇంటిపైకి ఎక్కి, కిటికి బయట వైపు ఉన్న సజ్జ పై నిల్చుని రిపేర్ చేస్తుండగా సజ్జ విరిగి కింద పడడంతో అక్కడే ఉన్న బండ రాయి తలకు బలంగా తాకడంతో తీవ్ర గాయం అయింది. వెంటనే 108అంబులెన్స్‌లో జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతుని భార్య పల్లికొండ సంధ్యారాణి ఇచ్చిన పిర్యాదు మేరకు సారంగాపూర్ ఎస్సై గీతా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## రక్తదానం చేయడంలో తనకు తానే సాటి




**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** రక్తదానం చేయడంలో తనకు తానే సాటి అని మరోసారి నిరూపించుకున్నారు సుల్తానాబాద్ మండలంలోని ఐతరాజు పల్లి గ్రామానికి చెందిన మద్ది సాయి కిషోర్ గౌడ్. పెద్దపల్లి జిల్లా ముత్తారం గ్రామానికి చెందిన లక్ష్మి అనే పేషెంట్ కి ప్రతిమ హాస్పటల్ లో బ్రెయిన్ సర్జరీ ఉండగా వారికి అరుదైన ఓ నెగటివ్ రక్తం అవసరం అని వై కె ఫౌండేషన్ కి సమాచారం ఇవ్వగా స్పందించిన సాయికిషోర్ గౌడ్ ప్రతిమ హాస్పటల్ బ్లడ్ బ్యాంక్ లో 31వ సారి రక్తదానం చేసి మానవత్వం చాటుకున్నాడు. అనంతరం సాయి కిషోర్ గౌడ్ మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి సేవ చేయడమే మా అంతిమ లక్ష్యమని అన్నారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబసభ్యులు వై కె ఫౌండేషన్ వ్యవస్థాపకులు కండెం సురేష్ ,గౌరవ అధ్యక్షులు విజేందర్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు వెంకటేష్, సాయికిషోర్ కృతజ్ఞతలు తెలియజేసారు.

## రాజన్న క్షేత్రంలో శ్రావణ మాస శోభ..

**ప్రజాపక్షం/ వేములవాడ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో మూడవ శ్రావణ సోమవారం సందర్భంగా భక్తుల రద్దీ వెల్లువెత్తింది. రాష్ట్రంలోని పలు జిల్లాలతో పాటు పొరుగు రాష్ట్రాల నుంచి కూడా భక్తులు తరలి వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. కల్యాణకట్ట, ధర్మగుండం, ఆలయ ప్రాంగణం, క్యూలైన్లు, ప్రసాదాల విక్రయ కేంద్రాలు సందడిగా మారాయి.ముందుగా భక్తులు కల్యాణకట్టలో తలనీలాలు సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు. ధర్మగుండంలో పుణ్యస్నానాలు ఆచరించిన అనంతరం స్వామివారితో పాటు పరివార దేవతలను దర్శించుకున్నారు. కుటుంబ సమేతంగా కోడెమొక్కులు, కుంకుమపూజలు, తామెత్తు బంగారం (బెల్లం) సమర్పణలు నిర్వహించారు. దర్శనానికి సుమారు నాలుగు గంటల సమయం పట్టింది.భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ ఈవో రాధాబాయి, అధికారులు, సిబ్బంది, ఎస్పీఎఫ్ సిబ్బంది పర్యవేక్షణ చేపట్టారు. ఉదయం 5.30 గంటలకు మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, సాయంత్రం 6 గంటలకు శ్రీ భీమేశ్వర ఆలయ మహా మండపంలో లింగార్చన నిర్వహించారు.

# రైతు బీమా పథకానికి దరఖాస్తుల స్వీకరణ

ప్రజాపక్షం/గొల్లపల్లి : తెలంగాణ ప్రభుత్వం రైతులకు శుభవార్త తెలియజేసింది.గతంలో రైతు బీమాకు దరఖాస్తు చేసుకొని రైతులు , కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు పొందిన రైతులకు రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించింది .2025 26 బీమా సంవత్సరానికి జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలో 2025 జూన్ 5 లోపు కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు పొందిన వారు గతంలో పట్టాదారు పాస్ పుస్తకాలు పొంది రైతు బీమాకు దరఖాస్తు చేసుకొని వారు ఈనెల 13 వరకు దరఖాస్తు చేసుకోవాలని మండలం వ్యవసాయ అధికారిని కరుణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీమా పొందే రైతు 18 ఏళ్ల నుంచి 59 ఏళ్ల మించకూడదని జననం 1966 ఆగస్టు 14 నుంచి 2007 ఆగస్టు 14 మధ్యలో పుట్టిన వారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు . దరఖాస్తు కొరకు రైతు బీమా దరఖాస్తు ఫారంతో పాటు పట్టాదారు పాస్ పుస్తకం , ఆధార్ కార్డుతో పాటు, నామిని ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులను జతపరిచి మండలంలోని రైతు వేదికలో సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులకు దరఖాస్తులు అందజేయాలని తెలిపారు.

## వధువు వివాహానికి మంగళసూత్రం మట్టెలు, వస్త్రాలు అందజేత



ప్రజాపక్షం/కోరుట్ల: జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని పోగుల భూమయ్యభాగ్య దంపతుల పుత్రిక వేదాన్సి అనే వధువు వివాహ నిమిత్తం కోరుట్ల పట్టణానికి చెందిన న్యాయవాది తోకల రమేష్‌జ్యోత్స్న దంపతులు వధువుకు మంగళసూత్రం, మట్టెలు వస్త్రాలను అందజేశారు. అలాగే తోకల రమేష్‌జ్యోత్స్న దంపతులు ఇప్పటివరకు 25 మంది వధువులకు మంగళసూత్రాలు, మట్టెలు, వస్త్రాలు అందజేశారు. న్యాయ వృత్తిలో ఉండి ప్రజలకు న్యాయం చేయడంతో పాటు సామాజిక సేవ చేయడం చాలా అభినందనీయమని పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తు తోకల రమేష్‌జోత్స్న దంపతులను అభినందించారు.

## ఐటిఐలో ప్రవేశానికి ఆహ్వానం

ప్రజాపక్షం/జగిత్యాల: జగిత్యాల పట్టణంలోని ఐటీఐ కోర్సుల నందు ప్రవేశం పొందడానికి ఆన్‌లైన్ ద్వారా జగిత్యాల ఐటీఐ కళాశాల నందు అడ్మిషన్లు ప్రారంభం అయినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. మొదటి, రెండవ దశలలో ఇప్పటికే దరఖాస్తు చేసినవారు, మళ్లీ దరఖాస్తు చేసుకునే అవసరం లేదని, ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 1 వరకు అభ్యర్థులు ఐటీఐ కాలేజి నందు నేరుగా ఒరిజినల్ ధృవపత్రాలను స్కాన్ చేసి పోర్టల్‌లో ఆన్‌లైన్ దరఖాస్తు చేయాలని, వాక్‌ఇన్ అడ్మిషన్లు ఈనెల 6వ తేది నుండి 28 తేది వరకు చేసుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని యువత సద్వినియోగపరుచుకోవాలని కోరారు.

## విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ


ప్రజాపక్షం/సారంగాపూర్: జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో సోమవారం విద్యార్థులకు ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జైపాల్ రెడ్డి నులిపురుగుల మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 119 ఏళ్ల పిల్లలకు ఉచితంగా ఆల్బెండజోల్ మందులు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డా. రాధారెడ్డి, సిహెచ్‌వో కుద్దుస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొండ్ర రామచంద్రారెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శేఖర్, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పత్తి ,వరి పంటలపై రైతులకు అవగాహన సదస్సు



ప్రజాపక్షం/గొల్లపల్లి: జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని లక్ష్మీ పూర్ గ్రామంలో అగ్రి సైన్స్ క్రాఫ్ట్ సైన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో సోమవారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా రీజినల్ డైరెక్టర్ మహిపాల్ ఆధ్వర్యంలో పత్తి ,వరి , కూరగాయ పంటలపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి పంటలో వచ్చే మోగి పురుగు , అగ్గి తెగులు నివారణకు,అధిక పిలకలు రావడానికి వసుధ ఒక కేజీ మందు ,మొగి పురుగుకు గుళికలు వరిలో వచ్చి వరిలో వచ్చే అగ్గి తెగులు జింక్ పురుగు నివారణకు బుజా నాలుగు కిలోల మందును ఉపయోగించాలని తెలిపారు .పత్తి పంటలో రసం పీల్చే పురుగు ,కాయ తొలుచు పురుగులకు వారాహి అనే మందు వాడాలని అలాగే పత్తి పెరగడానికి కాయలు బలంగా వృద్ధి చెందడానికి కల్కి ,ఫైన్ ,బూస్ట్ ,విఖ్యాత్ , అద్వైత మందులు రైతులు వాడుకోవాలని కంపెనీ యొక్క మందులు సంబంధిత ఫర్టిలైజర్ దుకాణంలో అందుబాటులో ఉన్నాయని కావలసినవారు తీసుకొని సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు .ఆరోగ్యవంతంగా రైతులకు ఆరోగ్యకరమైన జీవితం ఒక సేంద్రియ ఎరువులు వినియోగించిన ఆహారం తీసుకోవడం మాత్రమే అలాగే సేంద్రియ ఎరువులు వినియోగించడం వలన భూసారం పెరిగి మొక్కలు ఆరోగ్యవంతంగా ఉండి అధిక దిగుబడులు వస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్, ఎస్ ఓ శంకర్, గొల్లపల్లి భాగ్యలక్ష్మి సీడ్ ,ఫెర్టిలైజర్ స్థానిక డీలర్ రాజిరెడ్డి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## చిరుత కాదు.. హైనా..



ప్రజాపక్షం/ధర్మపురి : జగిత్యాలజిల్లా ధర్మపురి శివారులో గత మూడు రోజులుగా చిరుత పులి సంచరిస్తుందని వస్తున్న వార్తలతో ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారని వాస్తవానికి అది చిరుత కాదు హైనా అని ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ శ్రీనాథ్ తెలిపారు. ధర్మపురిలోని ఫారెస్టు రేంజ్ కార్యాలయంలో సోమవారం పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మపురి పరిసర ప్రాంతంలో చిరుత పులి కనిపించిందని స్థానికులు శనివారం జిల్లా అధికారులకు సమాచారం అందించారని అందిన సమాచారం మేరకు ఫారెస్టు సిబ్బందితో ధర్మపురి సమీపంలో పొలాలు, చెట్ల పొదల మాటున గాలింపు చేపట్టగా కొన్ని చోట్ల ఓ జంతువు పాదముద్రలు లభించగా, అట్టి ముద్రలను నిర్ధారణ కోసం హైదరాబాద్ వైల్డ్ లైఫ్ నిపుణులకు పంపించినట్లు చెప్పారు. సోమవారం ఇది చిరుత కాలిముద్రలు కావని, హైనా పాదముద్రలుగా నిర్ధారణ చేశారని తెలిపారు. హైనా వలన మనుషులకు ఎలాంటి ప్రాణ నష్టం జరగదని అది మేకలు,గొర్రెల కోసం వస్తుంటుందని తెలిపారు. ప్రజలు భయభ్రాంతులు చెందాల్సిన అవసరం లేదని, యధావిధిగా పనులు చేసుకోవచ్చని, గొర్రెల కాపరులు మాత్రం అప్రమత్తంగా ఉండాలని అన్నారు. డిప్యూటీ రేంజ్ అధికారి సదాశివుడు, సిబ్బంది ఉన్నారు.

## మన చేతుల్లోనే... మన ఆరోగ్యం



ప్రజాపక్షం/వేములవాడ టౌన్: వేములవాడ స్థానిక వైద్య సిబ్బంది సూచనల మేరకు సోమవారం రోజు ప్రాథమిక పాఠశాల న్యూ అర్బన్ కాలనీ వేములవాడ లో చేతుల పరిశుభ్రత గురించి ఆశావర్కర్లు భాగ్య, లత మరియు ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీ నారాయణ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ చేతుల పరిశుభ్రత అనేది ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి మరియు వ్యాధులు వ్యాప్తి చెందకుండా నిరోధించడానికి ఒక ముఖ్యమైన పద్ధతి అని, ఇది సూక్ష్మ జీవుల వ్యాప్తిని తగ్గించడానికి ఆసుపత్రులలో వచ్చే ఇన్ఫెక్షన్లను నివారించడానికి మరియు వృత్తిపరమైన అంటూ వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడానికి సహాయపడుతుందని, చేతుల ద్వారానే సూక్ష్మ జీవులు శరీరంలోకి ప్రవేశిస్తాయని , కాబట్టి చేతులను శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చు అని, చేతులను శుభ్రంగా ఉంచుకోవడం వల్ల వ్యక్తిగతంగా పరిశుభ్రంగా ఉండడమే కాకుండా సమాజంలో ఆరోగ్యకరమైన వాతావరణాన్ని పెంపొందించడానికి సహాయపడుతుందని, ఆసుపత్రులు మరియు ఇతర ఆరోగ్య సంరక్షణ కేంద్రాల్లో చేతుల శుభ్రత అనేది ఇన్ఫెక్షన్ల వ్యాప్తిని అరికట్టడానికి ఒక ముఖ్యమైన పద్ధతి అని, సబ్బు మరియు నీటితో చేతులను కనీసం 20 నిమిషాల పాటు రుద్దుతూ శుభ్రంగా కడుక్కోవాలని, చేతులు కడుక్కోవడానికి వీలు లేని సందర్భాల్లో ఆల్కహాల్ ఆధారిత హ్యాండ్ సానిటైజర్ లను ఉపయోగించాలని , చేతుల శుభ్రత అనేది ఒక చిన్న అలవాటు అయినప్పటికీ ఇది ఆరోగ్యానికి ఎంతో సాయపడుతుందని, మన ఆరోగ్యం మన చేతుల్లోనే దాగి ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుర్వేటి లక్ష్మీ నారాయణ, దాసరి సుజాత, అంగన్వాడి సూపర్వైజర్ అంజమ్మ, ఉపాధ్యాయురాలు లిక్కిడి మంజుల మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ కేఎల్. మహేంద్ర 18వ వర్ధంతి సభ

ప్రజాపక్షం/పెద్దపల్లి : సింగరేణి లో పది శాతం లాభాల్లో వాటా హక్కు సాధించిన మహానేత, స్వాతంత్ర్య సమర యోధుడు, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి మాజీ అధ్యక్షులు, ప్రపంచ కార్మిక సంఘాల మాజీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ అమరజీవి కామ్రేడ్ కే.ఎల్.మహేంద్ర 18 వ వర్ధంతి సందర్భంగా ఆగస్టు 12న ఉదయం 7 గంటలకు ఆర్జీ వన్ ఏరియా లోని గనులు, డిపార్ట్మెంట్ ల పై మరియు సాయంత్రం 5 గంటలకు గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో వర్ధంతి సభ ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనైనదని, సింగరేణి కార్మిక సోదరులు, సిపిఐ, ఏఐటియుసి ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం ఒక ప్రకటన లో పేర్కొన్నారు.

## మందు బాబులకు జైలు శిక్ష

ప్రజాపక్షం/ధర్మపురి: మద్యం సేవించి వాహనం తోలుతున్న ముగ్గురు వాహనదారులను కోర్టులో హాజరుపర్చగా ధర్మపురి మెజిస్ట్రేట్ యోగి జానకి జైలుశిక్ష విధించినట్లు జగిత్యాల జిల్లా ధర్మపురి ఎస్సై పులిచెర్ల ఉదయ్ కుమార్ తెలిపారు. జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాల నియంత్రణకై ఆదివారం సాయంత్రం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలానికి చెందిన కరుకూరి శ్రావణ్ కుమార్, ధర్మపురి మండలం గాదెపల్లికి చెందిన వెలుగు ప్రేమ్ సాగర్, జైన గ్రామస్థుడు సాయిని తిరుపతిలు మద్యం సేవించి తనిఖీలలో పట్టుబడ్డారు. కేసులు నమోదు చేసి ముగ్గురిని సోమవారం మేజిస్ట్రేట్ ముందు హాజరుపర్చగా శ్రావణ్ కుమార్‌కు ఐదు రోజులు, మిగతా ఇద్దరికి రెండేసి రోజుల జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించినట్లు ఆయన తెలిపారు. వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై ఉదయ్ కుమార్ తెలిపారు.

## శ్రావణ మాస సోమవారం సందర్భంగా ఆలయంలో భక్తుల రద్దీ

ప్రజాపక్షం/సారంగాపూర్: జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం పెంబట్ల, కోనాపూర్ గ్రామంలోని ప్రముఖపుణ్యక్షేత్రమైన శ్రీ దుబ్బ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో శ్రావణ మాసం మూడవ సోమవారం సందర్భంగా ఆలయ వేద పండితులు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు.

అనంతరం అలంకరణ అష్టోత్తర శతనామార్చనలు ధూప దీప నివేదనమంగళహారతి మంత్ర పుష్పములు, తీర్థ ప్రసాదాల వితరణ గావించారు. శ్రావణ మాసం సోమవారం సందర్భంగా భక్తులు కోనేరులో పుణ్యస్నానాలు ఆచరించి, ఉదయం నుండి భక్తులు క్యూలైన్‌లో ఓం నమో శివాయని అంటూ మారుమోగింది. కుంపటి, గజశూలం, కోడె మొక్కులు చెల్లించుకుని, స్వామివారిని దర్శించుకున్నారు.

అధిక సంఖ్యలో భక్తులు తరలిరావడంతో ఆలయంతో పాటు పరిసర ప్రాంతాల సందడిగా మారాయి. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో వి.అనూష, వ్యవస్థాపక ధర్మకర్త శంకరయ్య, ఆలయ ధర్మకర్తలు కొండ్ర రామచంద్రారెడ్డి, వాసం శ్రీనివాస్, పంగ కిష్టయ్య, శంకర్, మాజీ ప్రజా ప్రతినిధులు కోల శ్రీనివాస్, బొడ్డుపెల్లి రాజన్న, అర్చకులు ఆలయ సిబ్బంది రజనీకాంత్, లక్ష్మి రాజం, శివ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు డీ వార్మింగ్ మందుల పంపిణీ

ప్రజాపక్షం/ఎడపల్లి: జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం ఎడపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రభుత్వ, ప్రైవేట్, అంగన్‌వాడీలలో గల 1 నుంచి 19ఏళ్ల లోపు గల వారికి నులి పురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేశారు. ఎడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో పాఠశాలలోని విద్యార్థులకు ఈ మాత్రలను అందచేశారు. ఎడపల్లి మండల వ్యాప్తంగా 7841మంది పిల్లలకు గాను 7342మంది పిల్లలకు నులి పురుగుల నివారణ మాత్రలు వేయడం జరిగిందని మిగతా వారికి మాప్ అప్ డే రోజు వేయడం జరుగుతుందని తెలిపారు. ఎడపల్లి ఉర్దూ మీడియం పాఠశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా పర్యవేక్షకులు, మండల వైద్యాధికారి వినీత్ రెడ్డి, సూపర్ వైజర్లు దేవేందర్, రాజేశ్వర్, ఎఎన్ఎంలు, అంగన్ వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.



## బ్లాస్టింగ్ కాంట్రాక్టు కార్మికులకు 26 మాస్టర్లు ఇవ్వాలి

**ప్రజాపక్షం/శ్రీరాంపూర్ :** ప్రతీనెల బ్లాస్టింగ్ కాంట్రాక్టు కార్మికులకు 26 మాస్టర్లు కల్పించాలని ఎస్‌సికేఎస్ సిఐటియు రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సోమవారం ఓసిపిలో జరిగిన ద్వారసమావేశంలో ఆయన మాట్లాడుతూ బ్లాస్టింగ్ కాంట్రాక్టు కార్మికులకు జీవనాధారం కూడా ఇవ్వక పోడం దారుణమన్నారు. వెంటనే మాస్టర్లు, ప్రతీనెల మొదటి వారంలో వేతనాలు, ప్లేసిప్స్ ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు దుంపల రంజిత్ కుమార్, సిఐటియూ జిల్లా కార్యదర్శి, ఏరియా బ్రాంచి కార్యదర్శి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## పాఠశాలలో జాతీయ నులిపురుగుల దినోత్సవం

**ప్రజాపక్షం/దిలావర్పూర్ :** జాతీయ నులిపురుగల నివారణ దినోత్సవం ను పురస్కరించుకొని దిలావర్పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అల్బండాజోలు మాత్రాలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దిలావర్పూర్ డాక్టర్ ప్రియాంక వైద్యాధికారి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు సదానందం,సామజిక ఆరోగ్య అధికారి రాజేశ్వర్,ఆధ్వర్యంలో విద్యార్థుల కు అల్బండజోలు మాత్రాలను వేయడం జరిగింది.ఈ మాత్రాలను 1సం,19 సం,రాల వరకు వేయడం జరుగుతుందని,అన్ని ప్రభుత్వ,ప్రైవేట్,అంగన్వాడీ సెంటర్స్ లలో వేయడం జరిగిందని,ఈ మాత్రాలు వేసుకోవడం వల్ల విద్యార్థులకు నులిపురుగులు, నశించి, జ్ఞాపకాశక్తి పెరుగుతుంది,బుద్ధిమాంధ్యము తొలగి, ఆరోగ్యావంతముగా ఉంటారని వైద్యాధికారి తెలిపారు.అదేవిధంగా వ్యక్తిగీత పరిశుభ్రత, తినేముందు చేతులు శుభ్రంగా కడగాలని సూచించారు.కార్యక్రమంలో మండల విద్యాధికారి,శంకర్,మండల పంచాయతీ అధికారి గోవర్ధన్, ఐ సిడిస్ సూపర్వైజర్ ప్రసన్న దేవి,గ్రామ పంచాయతీ ఈఓ చంద్రశేఖర్,పాఠశాల ఉపాధ్యాయులు, పుష్ప, ఆశాలు విజయలక్ష్మి ,విజయలు పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** బిసిలకు 42 శాతం రిజర్వేషన్లను ప్రభుత్వం కల్పించాలని నవ సంఘర్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు అప్క గజేందర్ యాదవ్ అన్నారు.సోమవారం నిర్మల్ ప్రెస్ క్లబ్ భవన్ లో బీసీలతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం విద్య, ఉద్యోగ, రాజకీయం, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు పెంచాలని అసెంబ్లీలో తీర్మాణం చేసి కేంద్రానికి పంపించడం జరిగిందన్నారు.కానీ ఆ బిల్లును కేంద్ర ప్రభుత్వం ఆమోదించకుండా అసత్య ప్రచారాలతో ద్వంద్వ వైఖరిని అవలంబిస్తుందంటూ విమర్శించారు.ఇప్పటికైనా పార్లమెంట్‌లో బిజెపి ప్రభుత్వం బీసీల బిల్లును ఆమోదించాలన్నారు. లేదంటే ఉద్యమం ఉదృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఫిరోజ్,సెక్రెటరీ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# నులిపురుగుల నిర్మూలనకు సమష్టి కృషి

### కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాపక్షం/ నస్పూర్ :** పిల్లల ఆరోగ్యానికి పులిపురుగుల నిర్మూలన అత్యవసరమని, అందరూ కలిసికట్టుగా కృషిచేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.
జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా సోమవారం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో అల్బెండజోల్ మాత్రల పంపిణి కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు మాత్రలు తినిపించారు. జిల్లాలో 1నుండి 19ఏళ్ల వయసున్న 1,58,480 మంది పిల్లలకు 930 అంగన్వాడీలు, పాఠశాలలు, కళాశాలల ద్వారా మాత్రలు అందిస్తున్నామని చెప్పారు. నులిపురుగుల నిర్మూలనతో రక్తహీనత తగ్గి పిల్లల శారీరక, మానసిక అభివృద్ధి, పాఠశాల హాజరు శాతం పెరుగుతుందని తెలిపారు. 1నుండి3 ఏళ్ల పిల్లలకు సగం మాత్ర, మిగతా వారికి పూర్తి మాత్ర ఇవ్వాలని, పరిశుభ్రత పాటించాలని, పాదరక్షలు ధరించాలని, బహిరంగ మలవిసర్జన నివారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, విద్య,సంక్షస్త్రమ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రోడ్ల పనుల్లో నాణ్యతా లోపం



**ప్రజాపక్షం/ సిర్పూర్ (టి) :** సిర్పూర్ (టి) మండలంలో జరుగుతున్న రోడ్డు పునర్నిర్మాణ పనుల్లో నాణ్యత లేకపోవడంపై స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పలు ప్రధాన రహదారులపై పనులు జరుగుతున్నా సరైన పద్ధతులు పాటించకపోవడం, తక్కువ నాణ్యత గల మెటిరియల్స్ వాడటం వల్ల రోడ్లు త్వరలోనే దెబ్బతింటాయనే ఆందోళన వ్యక్తమవుతుంది. పని ప్రదేశాలను పరిశీలించినప్పుడు ముదురు పొరల్లో మట్టి బాగా కుదిరించకపోవడం వంటి లోపాలు కనిపించాయని ప్రజలు ఆరోపించారు. ఇలా పనులు కొనసాగితే వర్షాల సమయంలో రోడ్లు మళ్లీ పాడైపోతాయని, పునరుద్ధరణకు ప్రభుత్వం భారీగా ఖర్చుపెట్టాల్సి వస్తుందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**నాణ్యత పరిమాణంపై చర్యలు :** ఆర్ అండ్ బి ఏఈ క్రాంతికుమార్ ఈ నేపథ్యంలో రోడ్డు పనులపై గట్టి చర్యలు తీసుకుంటున్నామని, నాణ్యత విషయంలో ఎలాంటి సడలింపు ఇవ్వబోమని, లోపాలను వెంటనే సరిదిద్దేందుకు ప్రయత్నిస్తున్నామని ఆర్అండ్‌బి ఏఈ క్రాంతికుమార్ తెలిపారు.

# రైతు భీమా దరఖాస్తుల స్వీకరణ



**ప్రజాపక్షం/ కాగజ్‌నగర్ రూరల్ :** కొత్తగా పట్టాదారు పాసుపుస్తకం పొందిన 18 నుంచి 59 సంవత్సరాల వయసు ఉన్న అర్హులైన రైతులు రైతు భీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి జి.రామకృష్ణ అన్నారు.
సోమవారం మండలంలోని ఈస్గాం, జంబుగా గ్రామాలలో కొత్తగా పట్టా పాస్‌బుక్ పొందిన రైతు భీమా అప్లికేషన్‌లను మండల వ్యవసాయాధికారి రామకృష్ణ, ఎఇఒ దుర్గా భవాని తీసుకొని వివరాలను రైతు భీమా పోర్టల్‌లో నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎఒ మాట్లాడుతూ రైతు భీమా చేసుకున్న రైతులు ఎలాంటి ప్రీమియం చెల్లించకుండా ప్రమాదవశాత్తు లేదా ఎలాంటి కారణం చేత మరణించిన రైతు కుటుంబానికి రూ. 5 లక్షలు ప్రభుత్వం నుంచి నేరుగా నామిని బ్యాంకు ఖాతాలో జమన చేయడం జరుగుతుందన్నారు. రైతు పట్టా పాస్‌పుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్, నామిని ఆధార్ కార్డు జిరాక్స్, రైతుభీమా ఫారం దరఖాస్తులను రైతు స్వయంగా వెళ్లి సంబంధిత ఏఈఓలకు ఈనెల 13లోగా అందజేయాలని సూచించారు. ఇంతకు ముందే నమోదు చేసుకున్న రైతులు ఏమైనా సవరణలు ఉంటే సరి చేసుకోవాలని, ప్రమాదవశాత్తు నామిని చనిపోయినా కొత్త నామిని మార్పు కోసం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. పట్టాదార్ పాసుపుస్తకం ఉండి ఇంతకు ముందు నమోదు చేసుకొని రైతులు కూడా పూర్తి వివరాలతో సంబందిత ఏఈఓను సంప్రదించాలని రైతులను కోరారు.

# విద్యార్థుల ఆరోగ్యంపట్ల ప్రత్యేక శ్రద్ధవహించాలి



**ప్రజాపక్షం/బైంసా :** విద్యార్థుల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ సూచించారు. సోమవారం మండలం లోని సుంక్లీ గ్రామం లో జాతీయ నులి పురుగుల దినోత్సవం సందర్భంగా నులి పురుగుల నివారణకు చిన్నారులకు ఆల్బండజోల్ టాబ్లెట్ లను పంపిణి చేసిన సందర్బంగా మాట్లాడారు.1 నుండి 19 సంవత్సరాల పిల్లలకు తప్పనిసరిగా మాత్రలను వేయించాలన్నారు.ప్రతి పిల్లాడికి మాత్రలు వేసేలా ఉపాధ్యాయులు,అంగన్వాడీ టీచర్లు, ఆరోగ్య సిబ్బంది బాధ్యత తీసుకోవాలని సూచించారు.వర్షాకాలం నేపథ్యంలో వ్యాధులు ప్రజల కుండా ఆరోగ్య సిబ్బంది ఎప్పటికప్పుడు దృష్టిసారించాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డి.ఎం. అండ్ హెచ్‌వో డాక్టర్ ఆకాష్, ఎం.పి.డి.వో సుధాకర్ రెడ్డి,మండల విద్యాధికారి సుభాష్, సి.డి.పి.వో రాజశ్రీ, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రమణరావ్,మాజీ ఎం.పి.పి.అబ్దుల్ రజాక్,సీనియర్ నాయకులు సొలంకి భీమ్ రావ్,బిజెపి మండల అధ్యక్షురాలు సిరం సుష్మరెడ్డి,నాయకులు పండిత్ రావ్ తో పాటు మండల నాయకులు పాల్గొన్నారు.



## ‘ఇందిరమ్మ ఇండ్లు’నిరుపేదలకు వరం

### ఎమ్మెల్సీ దండే విఠల్

**ప్రజాపక్షం/సిర్పూర్ (టి) :** ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదింటి సొంతింటి కలను నెరవేరుస్తున్నామని, అది కేవలం ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యం అవుతుందని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ అన్నారు. సోమవారం సిర్పూర్ (టి) మండలంలోని గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేసి లబ్దిదారులకు మంజూరు పత్రాలను ఎమ్మెల్సీ దంటే విఠల్ అందజేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదల సొంతింటికల సాకారం ప్రజా ప్రభుత్వం యొక్క లక్ష్యం అని, ఇందులో ఎవరైనా దళారులు చేతివాటం ప్రయోగిస్తే కఠినచర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఇంట్లు లేని ప్రతి నిరుపేదలకు ఇంట్లు మంజూరు చేస్తామని దళారులను నమ్మి ఎరువ మోసపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో సిర్పూర్ మండల అధికారులు , తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



## సంక్షేమ పథకాలు అర్హులకు అందించడమే కాంగ్రెస్ లక్ష్యం

**ప్రజాపక్షం/శ్రీరాంపూర్ :** తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన లబ్దిదారులకు అందించడమే కాంగ్రెస్ పార్టీలో ప్రధాన లక్ష్యమని, నస్పూర్ మండల ఇన్చార్జి నూకల రమేష్ అన్నారు. పట్టణంలోని 1వ వార్డులో నాయకులు భీమ్ శంకర్ అధ్యక్షతన సోమవారం ముఖ్య కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో హాజరై ఆయన మాట్లాడారు. ప్రజల మధ్యలో ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ కార్యకర్తలు అందరూ ముందుండాలని పిలుపునిచ్చారు. అలాగే అర్హులైన లబ్దిదారులందరికి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, పెన్సన్లు అందేలా కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో డిసిసి మెంబర్ భీమ్ రవి, మాజీ కౌన్సిలర్ బండి పద్మ, మహిళ అధ్యక్షురాలు కమలమ్మ, దాసు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## విద్యార్థినుల భద్రతకు షీ టీమ్ అండగా ఉంటుంది

**ప్రజాపక్షం/మందమర్రి :** మందమర్రి మహాత్మా గాంధీ జ్యోతిబా పూలే బాలికల పాఠశాలలో సోమవారం విద్యార్థినుల భద్రతపై షీ టీమ్ అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి మంచిర్యాల షీ టీమ్ ఎస్ఐ ఉష, మందమర్రి ఎస్ఐ రాజేఖర్ పటేల్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఎస్ఐ ఉష మాట్లాడుతూ మహిళలు, యువతలు, విద్యార్థినులను వేధింపుల నుండి రక్షించేందుకే షీ టీమ్స్ ఏర్పాటయ్యాయని చెప్పారు. బస్టాప్‌లు, పాఠశాలలు, కళాశాలలు వంటి ప్రజా ప్రదేశాల్లో మఫ్టిలో పర్యటిస్తూ ఆకతాయిలను అరికట్టడం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఎలాంటి వేదింపులు ఎదురైనా భయపడకుండా వెంటనే డయల్ 100 లేదా షీ టీమ్ వాట్సాప్ ద్వారా సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని భరోసా ఇచ్చారు. ఎస్ఐ రాజశేఖర్ పటేల్ మాట్లాడుతూ విద్యార్థినులు ఆత్మవిశ్వాసంతో చదువుపై దృష్టి సారించాలని, వారి రక్షణ బాధ్యతను పోలీసులు తీసుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పోలీసులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# ప్రమాదభరితంగా బంగాల్‌పేట్ రోడ్డు మూలమలుపు

## ఈ రహదారి వెంటే కలెక్టర్ కార్యాలయం ఉండడం గమనార్హం
## ఉన్నతాధికారులు స్పందించి రోడ్డు బాగు చేయాలని పలువురి విన్నపం



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ పట్టణంలోని బంగాల్ పేట్ చెరువు కట్టపై రెండు వైపులా వాహనాలు వెళ్లేందుకు రహదారులు బాగుంటేనే ప్రమాణం సాఫీగా జరుగుతుంది.అలాగే వాహనదారులు తమ తమ గమ్యస్థానాలకు సుఖంగా చేరుకుంటారు.అలా కాకుండా రోడ్డు కు ఒకవైపు బాగుండి,మరోవైపు గుంతలు ఏర్పడినా,రోడ్డు బాగా లేకపోయినా ప్రమాదాలు అనేవి జరుగుతూనే ఉంటాయి.ఇలాంటిది నిర్మల్ కలెక్టరేట్ వెళ్లేందుకు బంగల్ పేట్ చెరువు కట్ట మూలమలుపు వద్ద ప్రతినిత్యం ఏదో ఒక ప్రమాదం జరుగుతూనే ఉంటుంది.బంగల్ పేట్ చెరువు కట్టపై ఒకవైపు బీటీరోడ్డు,మరోవైపు మట్టిరోడ్డు ఉన్నాయి.మట్టి రోడ్డుపై గుంతలు ఏర్పడడంతో వాన దారులు,రెండువైపుల దారి ఉన్నా గాని బీటీ రోడ్డుపైనే ప్రయాణం కొనునసాగిస్తున్నారు.అయితే ఎదురెదురుగా వస్తున్నా వాహనాలు ఒకే వైపు బీటీ రోడ్డుపై ప్రయాణించడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి.ఆ రోడ్డుపై ఎలాంటి సూచిక బోర్డులు లేకపోవడంతో వాహనదారులు అది గమనించక వాహనాలు నడపడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి.అంతేకాకుండా నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎల్లపల్లి గ్రామ సమీపంలో నిర్మించిన కలెక్టర్ కార్యాలయానికి వెళ్లాలంటే బంగాల్పేట్ చెరువు కట్ట పై నుండి ప్రయాణికులు ప్రయాణించాల్సి ఉంటుంది. ఈ రహదారి గుండా ఎల్లపెల్లి, అనంతపేట్, నీలాయిపేట్, మేడిపల్లి, ఎల్లారెడ్డి పేట్, భాగ్యనగర్,తదితర గ్రామాల ప్రజలు ఈ రహదారి గుండానే ప్రయాణిస్తుంటారు.ఈ రహదారికి ఎలాంటి సూచిక బోర్డ్లు గాని,రోడ్డుకు ఇరువైపులా ఇనుపకంచలు గాని లేవు,ఇటీవల ప్రమాదాలు జరిగి ఒక యువకుడు కూడా మరణించడం జరిగింది.అలాగే ఒక ఆటో కూడా బోల్తప్పడి ప్రయాణికులకు గాయాలయ్యాయి.ఏదైనా అనుకొని ప్రమాదం జరిగితే మరణించడం జరగుతుంది.బంగల్ పెట్ చెరువు కట్టకు ఇరువైపులా సూచిక బోర్డులు ఇనుపకంచెలు ఏర్పాటు చేయాలని మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ కు,జిల్లా కలెక్టర్‌కు పలు కాలనీల,గ్రామాల ప్రజలు వినతి పత్రాలు అందజేయడం కూడా జరిగింది.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి బంగాల్ పెట్ చెరువు కట్టకు ఇరువైపులా ఇనుప కంచెలు ఏర్పాటు చేయాలని,అలాగే గుంతలుగా ఏర్పడిన మట్టి రోడ్డుపై మొరం పోసి బాగు చేయాలని ప్రజలు కోరుతున్నారు.



## దిలావర్‌పూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నులిపురుగల నివారణ మాత్రల పంపిణీ

**ప్రజాపక్షం/దిలావర్‌పూర్ :** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం రోజున జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్బంగా విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలలు పంపిణీ చేయడం జరిగింది.ఈ మాత్రలు చిన్నారుల పేగుల్లో ఉండే నులిపురుగులను నివారించి రక్తహీనతలు అదికమించేందుకు,రోగనిరోధక శక్తి పెంపొందించేందుకు, రోగనిరోధిక శక్తి పెంపొందించేందుకు ఈ మాత్రలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ మాత్రలు ఒకటి నుంచి 19 సంవత్సరాల వయసు వారందరికీ పంపిణీ చేయడం జరిగింది. నులిపురుగులు కలిగిన పిల్లలు రక్తహీనత పోషకార లోపం ఆకలి మందగించడం బలహీనత, ఆందోళన, కడుపునొప్పి, వికారం, తిసారం, మలంలో రక్తం పడడంతో పాటు వయసుకు తగిన ఎదుగుదల సన్నగిల్లుతుంది. అని కళాశాల ప్రిన్సిపల్ పి.సుదర్శన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పి.సుదర్శన్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి మాలెపు కృష్ణ ఎజీఎంసీ రామారావు స్థానిక ఆశ కార్యకర్తలు సత్తమ్మ తిరుమల,అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఎంపిలాడ్స్ నిధుల మంజూరు

**ప్రజాపక్షం/భీమ్‌గల్ :** మండలంలో పలు అభివృద్ధి పనులను చెపట్టడానికి పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అర్వంద్ నిధులను మంజూరు చేశారని మండల బిజెపి అధ్యక్షుడు ఆరే రవీంధర్ అన్నారు. సోమవారం నాడు విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు మండలంలో ముచ్కుర్, రహత్‌నగర్ గ్రామాలలో ఎనిమిది లక్షల నిధులతో పలు అభివృద్ధి పనులను చెపట్టనున్నారని తెలిపారు. నిధులు మంజూరుకు సహకరించిన నియోజకవర్గ ఇంచార్జీ ఎలేటి మల్లీకార్జున్‌రెడ్డికి ధన్యవాధాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గంగాధర్,లక్ష్మణ్ గౌడ్, వెంకటేష్, నరేష్, ప్రదీప్, మంగ్యానాయక్, అభిలాష్ తదితరలు పాల్గోన్నారు.

## బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా ఫిర్యాదులను సోమవారం జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల స్వీకరించారు.జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి నిర్మల్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఆర్జీదారుల నుండి జిల్లా ఎస్పీ ఫిర్యాదులు స్వీకరించి వెను వెంటనే ఫిర్యాదుదారుల ముందే సంబంధిత పోలీస్ సేష్టన్ అధికారులకు ఫోన్ చేసి బాధితులకు చట్టపరంగా అందాల్సిన సహాయాన్ని అందించి వారి సమస్యలను పరిష్కరించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు.

తద్వార ఫిర్యాదు దారునికి పోలీస్ శాఖపై భరోసా,నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో అని ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్‌డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను మా దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.



## మాలమహానాడు ఆధ్వర్యంలో అమరవీరుల సంస్మరణ దినోత్సవం

**ప్రజాపక్షం/ఆర్మూర్ :** మునిసిపల్ కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో ఆర్మూర్ డివిజన్ మాల మహానాడు ఆధ్వర్యంలో మాల అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని మాల మహానాడు డివిజన్ అధ్యక్షుడు మాదరి రాజన్న, కోశాదికారి పులి గంగాధర్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి శెట్టిపల్లి నారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు పింజా పెద్ద భోజన్న, ఎం. కోటేశ్వర్‌రావు, చిట్టిమాల నగేష్ పాల్గొని 1997 ఆగష్టు 11న ఎస్‌సి వర్గీకరణ వ్యతిరేక పోరాట ఉద్యమంలో తమ ప్రాణాలను తృణ ప్రాయంగా అర్పించిన పానంగి శేషయ్య, గోపతోటి నారాయణల వీరోచిత పోరాట స్ఫూర్తిని కొనియాడి వారికి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం డివిజన్ అధ్యక్షులు మాదరి రాజన్న మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఎస్‌సి రిజర్వేషన్ల వర్గీకరణ చట్టం ప్రకారం మాల, మాల అనుబంధ కులాలకు తీవ్రంగా నష్టం జరుగుతుందని, ఎస్‌సి వర్గీకరణ వల్ల కేవలం ఒక కులానికి మాత్రమే న్యాయం జరిగి మిగతా ఎస్‌సి కులాలకు పూర్తిగా అన్యాయానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో మాల అమరవీరుల పోరాట స్ఫూర్తితో ఎస్‌సి రిజర్వేషన్ల వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాటం చేస్తామని, మాలలతో పెట్టుకున్న గత ప్రభుత్వాలు ఏవిధంగా అధికారానికి దూరమయ్యాయో కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్‌సి వర్గీకరణపై పునః సమీక్షించుకుంటే రాబోయే రోజుల్లో మాలలను కూడగట్టి కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఉపాధ్యక్షులు రొడ్డ సాయన్న, తలారి సుదర్శన్, నర్సయ్య, జీవన్, అంగరి ప్రదీప్ పాల్గొన్నారు.

## నులి పురుగు నివారణ దినోత్సవ మాత్రల పంపిణీ

**ప్రజాపక్షం/మాక్లూర్ :** మండలంలోని చిక్లీ అంగన్‌వాడీ, ప్రైమరీ స్కూల్‌లో నులి పురుగుల నిర్మూలనపై అంగన్‌వాడీ టీచర్లకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని, ఎఎన్ఎం రాణి, రేణుక అవగాహన కల్పించి అంగన్‌వాడీ పిల్లలకు నులి పురుగుల మాత్రలను అందజేశారు. 119 సంవత్సరాల పిల్లలకు నులి పురుగుల నిర్మూలనకై అల్బెండజోల్ మాత్రలను ఇవ్వటం జరుగుతుందన్నారు. పిల్లలు పాదరక్షలు లేకుండా ఆడటం, బహిరంగ మలవిసర్జన చేయడం, మురికి చేతులు శుభ్రంగా కడుక్కోకపోవటం కారణాలతో నులి పురుగులు మానవ పేగుల్లో పరాన్న జీవులుగా జీవించి వారికి పోషకాహార లోపం, రక్తహీనత, వాంతులు, విరేచనాలు, బలనత, బరువు తగ్గడం లాంటి లక్షణాలు కలగజేస్తాయని వివరించారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది రాని, రేణుక, సువర్ణ, మంజుల, అంగన్‌వాడీ సిబ్బంది సమంత, సుభాషిణి, పంచాయతీ కార్యదర్శి నవీన్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** మోపాల్ మండలం బోర్గాం(పి) గ్రామంలో కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి సోమవారం ఆకస్మిక తనిఖీ జరిపారు. ఆయుష్మాన్ భారత్ హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్ (పల్లె దవాఖాన) శాఖ గ్రంథాలయం, సొసైటీ ఎరువుల గిడ్డంగిని తనిఖీ చేశారు. పల్లె దవాఖానను సందర్శించిన కలెక్టర్, సిబ్బంది హాజరును పరిశీలించారు. ఈ హెల్త్ సెంటర్ ద్వారా అందిస్తున్న వైద్య సేవలపై ఆరా తీస్తూ రికార్డులను తనిఖీ చేశారు. ఇమ్యూనైజేషన్, ఎఎన్‌సీ చెకప్‌లు, టిబి ముక్త్ భారత్ అభియాన్, ఆరోగ్య శిబిరాల నిర్వహణ తదితర సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకునేలా చూడాలని హితవు పలికారు. హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో చేపట్టే ఆరోగ్య శిబిరాలు, ఇతర వైద్య సేవ కార్యక్రమాలపై ముందస్తుగానే ప్రజలు తెలిసేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. డెంగ్యూ, మలేరియా, విషజ్వరాలు వంటివి ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ఒకవేళ ఎవరికైనా సీజనల్ వ్యాధులు సోకితే తగిన చికిత్సలు అందిస్తూ ఇతరులకు సోకకుండా పరిసర ప్రాంతాలను ఫాగింగ్ జరిపించాలన్నారు. సహకార సంఘం ఎరువుల గోడౌన్‌ను సందర్శించి ఎరువుల స్టాక్ పరిశీలించారు. రైతులకు అవసరాలకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉన్నాయని ఇప్పటివరకు ఎలాంటి కొరత ఏర్పడలేదని సొసైటీ నిర్వాహకులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. కాగా ఎరువుల స్టాక్ వివరాలతో కూడిన బోర్డును అందరికి కనిపించేలా ఎరువుల విక్రయ కేంద్రాల బయట ప్రదర్శించాలని కలెక్టర్ సూచించారు.



## అర్హత గల సభ్యులను స్వయం సహాయక సంఘాల్లో ఏర్పాటు చేయాలి

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాను బలోపేతం చేయాలనే ఉద్దేశంతో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో మహిళ సంఘంలో సభ్యులను ఆగస్టు చివరి వరకు సంఘాలను ఏర్పాటు చేయాలని సోమవారం జడ్పీ ట్రేనింగ్ సమావేశంలో జిల్లాలోని అన్ని మండల ఎపియంలు, సీసీలు, ఎంఎస్, ఎబిలను డీఆర్‌డీఓ సాయగౌడ ఆదేశించారు. అర్హత గల సభ్యులను స్వయం సహాయక సంఘాలలో ఏర్పాటు చేయాలని, పెద్దల సంఘాలు ఏర్పాటు 60కిపైన వారు, విభిన్న ప్రతిభవంతుల సంఘాలు ఏర్పాటు, కిశోర బాలిక సంఘాల 1518 ఏర్పాటు చేయాలని సిబ్బందికి తెలిపారు. ఈ శిక్షనలో మధుసూదన్, డీపీఎంలు, ఎపియంలు, సిసిలు పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే



**ప్రజాపక్షం/ ఆసిఫాబాద్ :** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావులతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. రెబ్బెన మండలం గోలేటి గ్రామానికి చెందిన పేట తిరుపతి తన పేరిట గల పట్టా భూఇని సింగరేణి సంస్థ భూసేకరణ చేసినందున ఇట్టి భూమిలోని 324 నీలగిరి చెట్లకు సంబంధించిన నష్టపరిహారం ఇప్పించాలని, సిర్పూర్ (టి) మండలం డోర్‌పల్లి గ్రామానికి చెందిన దుర్గం ఋషి తన పేరిట చింతలమానేపల్లి మండలం రణవెల్లి గ్రామ శివారులో గల లావుని పట్టా భూమిని వేరొక వ్యక్తి అక్రమంగా పట్టా పొందాడని, అట్టి పట్టాను రద్దు చేసిత తనకు న్యాయం చేయాలని, చింతలమానేపల్లి మండలం బూరెపల్లి గ్రామానికి చెందిన వడాయి సునీత తాను పదవ తరగతి చదివానని, తనను బూరెపల్లి గ్రామానికి డీలర్‌గా నియమించాలని, దహెగాం మండలం కమ్మర్‌పల్లి గ్రామానికి చెందిన షాజియా బేగం తన భర్త తాతల పేరిట గల భూమిని తమకు తెలియకుండా పట్టా మార్పిడికి ప్రయత్నిస్తున్నందున నిలుపుదల చేయాలని, పెంచికల్‌పేట మంలడం ఎల్కపల్లి గ్రామానికి చెందిన కుమ్మరి పెద్ద పెంటయ్య తాను సాగు చేస్తున్న ప్రభుత్వ భూమిని లావుని పట్టా చేయాలని కోరుతూ పలువురు దరఖాస్తులు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన సమస్యలపై క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే దిశగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఆర్జీదారులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

**ప్రజాపక్షం/శివ్వంపేట :** మెదక్ ఎంపి రఘునందన్‌రావు చొరవతో మండలంలోని పిల్లుట్ల గ్రామానికి చెందిన ఎందని కృష్ణ కూతురు మానసకు మం జూరు అయిన రూ. 18వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును సోమవారం బీజేపీ మండలాధ్యక్షులు పెద్దపులి రవి చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమం లో గ్రామకమిటి అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్, మాజీ అద్యక్షులు గుల్లయ్యగారి శ్రీనివాస్, హనుమాన్ సే న రాజిరెడ్డి, జింక వెంకటేశం, జింక శ్రీకాంత్, దా సరి శంకర్, మాసాయిపేట గంగాధర్, గుల్లయ్యగారి రాజు, శ్రీశైలం తదితరులు ఉన్నారు.

## ప్రజావాణితో సమస్యలు పరిష్కారం

**ప్రజాపక్షం/కొండాపూర్ :** ప్రజావాణిలో ప్రజ సమస్యలు పరిష్కారం అవుతున్నాయని కొండాపూర్ తహసీల్దార్ బి. అశోక్ తెలిపారు. కొండాపూర్ రెవెన్యూ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ఐదు దరఖాస్తులను స్వీకరించినట్లు ఆయన తెలిపారు. దరఖాస్తును పరిశీలించి సమస్య త్వరితగా పరిష్కారం అయ్యే విదంగా కృషి చేస్తామన్నారు. ఎంపిడిఓ సత్తయ్య ఏపిఓ శ్రీనివాస్ తో పాటు వివిధ శాఖలకు చెందిన 13 మంది అదికారులు పాల్గొన్నారని తెలిపారు.

## పాఠశాల అభివృద్ధికి సహకారం అందిస్తా

### దాత కరుణాకర్ రెడ్డి

**ప్రజాపక్షం/గజ్వేల్:** ప్రభుత్వ పాఠశాలల్లో పేద విద్యార్థులే విద్యను అభ్యసించే అవకాశం ఉన్నందున వారి అభ్యున్నతికి తన వంతు పూర్తి సహకారం ఉంటుందని దాత కోడూరి కరుణాకర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఇప్పలగూడెం లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు యూనిఫామ్, స్టడీ మెటీరియల్, టై బెల్టులను అందజేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాఘవేందర్ గౌడ్, ఉపాధ్యాయులు కలీముల్లా, న్యాయవాది భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

## ప్రతి ఒక్క విద్యార్థికి నులిపురుగుల నివారణ మాత్రలు

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**ప్రజాపక్షం/నిర్మల్ :** 1 నుంచి 19 సంవత్సరాల వయసు ఉన్న వారందరికీ నులిపురుగుల నివారణ (ఆల్బెండజోల్ )మాత్రలు అందించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.సోమవారం సాయంత్రం సారంగాపూర్ మండలం చించోలి బి సమీపంలోని ప్రభుత్వ బాలుర మైనారిటీ వసతి గృహ విద్యార్థులకు అంతర్జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ఆల్బెండజోల్ మాత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ మాట్లాడుతూ,ఆల్బెండజోల్ మాత్రల వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని అన్నారు.ప్రతి సంవత్సరం విధిగా మాత్రలను తీసుకోవాలని అన్నారు.విద్యార్థులంతా ఆహారం తినే ముందు చేతులను శుభ్రంగా కడుక్కోవాలని చెప్పారు.వ్యక్తిగత శుభ్రతనుకు ప్రాధాన్యత ఇస్తూ,పరిసరాల పరిశుభ్రతను పాటించాలన్నారు.వానాకాలం అనారోగ్యనికి గురికాకుండా ఉండేలా జాగ్రత్తగా ఉండాలని తెలిపారు.విద్యార్థులతో కలెక్టర్ స్వయంగా మాట్లాడుతూ,పాఠశాల, వసతి గృహాలకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. వసతి గృహాల అన్ని కమిటీలను విద్యార్థులచే నిర్వహించాలన్నారు.పదవతరగతి విద్యార్థులు చక్కగా చదువుకొని మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.వసతి గృహాన్ని తనిఖీ చేశారు. విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని తెలిపారు.ప్రతీ రోజు విద్యార్థులకు మోనూ ప్రకారం నాణ్యమైన,రుచికరమైన భోజనాన్ని అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రాజేందర్,ఇన్ చార్జి డీఈఓ పరమేశ్వర్,కార్యక్రమ నిర్వహణ అధికారికి నయానా రెడ్డి,వైద్యాధికారులు సౌమ్య,పాఠశాల ఉపాధ్యాయులు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అందరికీ నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ

### కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి




**ప్రజాపక్షం/నిజామాబాద్ :** 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు కలిగిన వారందరికీ తప్పనిసరిగా నులిపురుగుల నివారణ మాత్రలు వేయించాలని కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి సూచించారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకుని బోర్గాం(పి) ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించి విద్యార్థులకు మాత్రలు వేసి మాట్లాడారు. 019 వయస్సు కలిగిన బాలబాలికలకు నులి పురుగుల నివారణ మాత్రలు వేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.
ఏ ఒక్కరూ కూడా తప్పిపోకుండా అందరికి ఆల్బెండజోల్ మాత్రలు వేసేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పాఠశాలలు, కళాశాలలు, అంగన్‌వాడీలలో పిల్లలకు ఈ మాత్రలు వేసుకునేలా పకడ్బంధీ పర్యవేక్షణ చేయాలని విద్య, వైద్యారోగ్య శాఖల అధికారులను ఆదేశించారు. ఒకవేళ ఎవరైనా కారణాలతో తప్పిపోతే 18న మలి విడతగా చేపట్టే కార్యక్రమంలో తప్పనిసరిగా వారికి మాత్రలు వేసేలా చూడాలన్నారు. 1009 మంది విద్యార్థులు కొనసాగుతున్న బోర్గాం(పి) పాఠశాల నిర్వహణపై ప్రజల్లో ఎంతో సదాభిప్రాయం ఉందని, అందుకే తల్లిదండ్రులు తమ పిల్లలను ఈ పాఠశాలలో చేర్పించేందుకు ఆసక్తి చూపుతున్నార న్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని పాఠశాలకు అవసరమైన వసతులు, మౌలిక సదుపాయాల కల్పన కోసం జిల్లా యంత్రాంగం తరపున ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని, ఇంకనూ పెద్ద మొత్తంలో సదుపాయాలు కావల్సి ఉన్న పక్షంలోనూ రాష్ట్రస్థాయిలోని ఉన్నతాధికారులను సంప్రదించి సౌకర్యాల మెరుగుదలను చొరవ చూపుతామన్నారు. కార్యక్రమంలో డీయంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ రాజశ్రీ, జిల్లా విద్యాధికారి అశోక్, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ అశోక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలపై సర్వత్రా ఉత్కంఠ

**ప్రజాపక్షం/కొండాపూర్ :** స్థానిక ఎన్నికలపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ప్రభుత్వం ఎన్నికలను ఎప్పుడు నిర్వహిస్తుందో తెలియని ఆయోమయ పరిస్థితిలో ఆశావాహులు ఉన్నారు. రేసులో నిలబడి వారికి ఎదురుచూపులు తప్పడం లేదు. ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలనే ఉద్దేశ్యంతో ముందుకు వెళ్తున్న నేపథ్యంలో ఈ యొక్క ప్రక్రియ సాధ్యమ అవుతుందా? పాత రిజర్వేషన్ల ప్రకారం ఎన్నికలు నిర్వహిస్తారా? అనే అంశం సర్వత్రా చర్చాంశనీయ అశంగా మారింది. సంగారెడ్డి జిల్లాలో 26 మండలాల్లో 271 ఎంపిటీసీ స్థానాలు ,26 జడ్పీటీసీ స్థానాలు 631 గ్రామపంచాయతీలు ఉన్నాయి. కాగా 2024 ఫిబ్రవరిలో సర్పంచులు వార్డు సభ్యుల పదవీకాలం ముగిసింది. ప్రజా ప్రతినిదులు లేక గ్రామాల్లో అభివృద్ధి పనులు కుంటుపడుతున్నాయి. సెప్టెంబర్ 30 తేది లోపు ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వానికి హైకోర్టు సూచనలు పంపింది. ఈ నేపథ్యంలో స్థానిక ఎన్నికల నిర్వహణకు సాంకేతాలు వస్తున్నా ఎప్పుడు అనే దానిపై స్పష్టత లేదు. ప్రభుత్వం ముందుగా ఎంపిటీసీ జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు మొగ్గు చూపుతుందనే ఉహగానాలు వినిపిస్తున్నాయి . మరి ప్రభుత్వం ఎన్నికలను ఎప్పుడు ఏ రిజర్వేషన్ల ప్రకారం నిర్వహిస్తుందో వేచి చూడాల్సిందే మరి.

## నేటి ప్రజావాణి 40 దరఖాస్తులు

**ప్రజాపక్షం/సంగారెడ్డి:** ప్రజా సమస్యలకు సంబందించిన దరఖాస్తులను సత్వరమే పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఈ రోజు మొత్తం 40 దరఖాస్తులు అందాయని జిల్లా కలెక్టర్‌పి. ప్రావీణ్యతెలిపారు. సంగారెడ్డి కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ఈ కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్ ,మాదురి, నారాయణ ఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఆర్జీదారులు నుండి ఆర్జీలను స్వీకరించారు. అందిన దరఖాస్తులను సంబందిత శాఖల అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి లో అందిన ప్రతి దరఖాస్తుపై రికార్డు నిర్వహణ చేపట్టి ప్రతి పిర్యాదు పరిష్కారం అయ్యేవరకు ఫోలో ఆప్ అని తెలిపారు. ప్రజల సమస్యలను వినడమే కాకుండా వాటి పరిష్కారం కోసం పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## కష్టపడి చదివితే ఉత్తమ ఫలితాలు

**ప్రజాపక్షం/శివ్వంపేట :** కష్టపడి చదివితే ఉత్తమ ఫలితాలు సాధిస్తారని మండల విద్యాధికారి బుచ్యానాయక్ అన్నారు. సోమవారం పెద్దగొట్టిముక్ల ఉన్నత పాఠశాలలో అక్షర సేద్యం ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి వేల్పుల రాజు ఆధ్వర్యంలో గత విద్యాసంవత్సరంలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు కె.శ్రీవల్లి 545 మార్కులు 2వేల నగదు బహుమతి, జి.పరమేశ్వరికి 524 మార్కులు రూ. 1500 నగదు, ఏ.అక్షయ 516 మార్కులు 1000 నగదు, జి. భానుశ్రీ 508 మార్కులు రూ. 1000 నగదు బహుమతితో పాటు ప్రశంసా పత్రాలు అందజేసి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సుంకరి కృష్ణ, ప్రధానోపాధ్యాయులు సురేశ్, ఉపాధ్యాయులు సురేశ్, జీఎంఆర్ ఫౌండేషన్ శ్రీనివాస్, రవికుమార్, వంశీ, హరిబాబు, రాజు, దయాకర్ తదితరులు ఉన్నారు.

## నులి పురుగుల నివారణతో మెరుగైన ఆరోగ్యం : కలెక్టర్

**ప్రజాపక్షం/మెదక్ :** విద్యార్థుల శారీరక, మానసిక ఎదుగుదలను నిరోధించే సూక్ష్మజీవులు (పరాన్న జీవులు) నులిపురుగులను నిర్మూలించడం అత్యంత ప్రాధాన్యత అని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. జాతీయ నులి పురుగుల దినోత్సవం సందర్భంగా మెదక్ జిల్లా కేంద్రం లోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల/ కళాశాల లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా వైద్య అధికారి డాక్టర్ శ్రీరామ్, డిప్యూటీ డిఎంహెచ్ఓ అనిలా తో కలిసి కలెక్టర్ రాహుల్ రాజ్ ముఖ్య అతిధిగా పాల్గొని విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేగుల్లో ఏర్పడే నులిపురుగుల వల్ల పిల్లల ఎదుగుదల మందగించడం, నీరసం, రక్తహీనత, చదువులో ఏకాగ్రత కోల్పోవడం వంటి రుగ్మతలతో బాధపడతారని వీటని నివారించేందుకు ప్రభుత్వం నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేస్తుందన్నారు. సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల కళాశాల ప్రిన్సిపల్ జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి మాధురి, మలేరియా అధికారి నవ్య, ప్రోగ్రాం అధికారి హరిప్రసాద్, యూపీఎస్సీ డాక్టర్లు గౌతమ్ చారి, వినయ్ సుశీల్ పాల్గొన్నారు.

# భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తం

### సంగారెడ్డి కలెక్టర్ పి .ప్రావీణ్య



**ప్రజాపక్షం/సంగారెడ్డి :**జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలను అప్రమత్తం చేయాలని జిల్లా కలెక్టర్ పి .ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ ప్రావీణ్య జిల్లాలోని రెవెన్యూ నీటి పారుదల శాఖ ,మున్సిపల్ ,పోలీసు వైద్య ఆరోగ్య శాఖ పంచాయతీరాజ్ శాఖల అధికారులతో భారీ వర్షాల నేపథ్యంలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడారు. గత మూడు రోజులుగా కురుస్తున్న భరీ వర్షాలు జిల్లాలోని వాగులు ,వంకలు చెరువులు, కుంటలను పొంగి పోర్లుతున్నాయని అటువైపుగా ప్రజలు వెళ్లకుం డా అవసరమైన జాగ్రత్తచర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. చెరువుల నీటి మట్టం పూర్తిస్థాయికి చేరుకోవడం తో కట్టలు,తూములు తెగే అవకాశాలున్న ప్రాంతాల్లో ముందస్తుగా భారీకేట్లు ఏర్పాటు చేయాలని నీటిపారుదల శాఖకు ఆదేశాలు జారీ చేశారు. కాలువలు చెరువుల్లో పిల్లలు ,పెద్దలు ఈతకు వెళ్లకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ చేపట్టాలని అవసరమైన చోట ఇసుక బస్తాలు సిద్ధం చేయాలని నీటి పారుదల శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. విద్యుత్ శాఖ అదికారులు విద్యుత్ స్తంభాలను,ట్రాన్స్‌ఫార్మర్లకు ప్రజలు దగ్గరగా వెళ్లకుండా చర్యలు చేపట్టాలని వర్షాల సమయంలో విద్యుత్ షాక్ ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అదికారులను ఆదేశించారు. భారీ వర్షాల నేపథ్యంతో లోతట్టు ప్రాంతాల ప్రజలను ప్రాంతాలకు తరలించాలని సూచించారు. సంబందిత శాఖలఅదికారులుతదితరులుపాల్గొన్నారు.

## గంజాయి కట్టడికి డాగ్ స్వాడ్‌తో తనిఖీలు

**ప్రజాపక్షం/కొహెడ:**గంజాయి ఇతర మత్తుపదార్థాల నివారణ గురించి కొహెడ పోలీస్ స్టేషన్ పరిధిలోని జ్యోతిరామ్ నాయక్ తండా, గ్రామంలో తదితర ప్రాంతాలలో పరిసర ప్రాంతాలలో నార్కటిక్ డాగ్స్ అనుమానస్పద ప్రాంతాలలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ అభిలాష్ మాట్లాడుతూ పోలీసు కమిషనర్ ఆదేశాల మేరకు కిరాణా షాపులలో, టీకొట్లలో తదితర అనుమానాస్పద ప్రదేశాలలో డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల గురించి నార్కొటిక్ డాగ్స్‌తో తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు.యువత గంజాయి తాత్కాలిక ఆనందం కొరకు తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని,గంజాయి ఇతర మత్తు పదార్థాలు, మత్తు పదార్థాలు కలిపిన చాక్లెట్స్ ఎవరైన కలిగి ఉన్న అక్రమంగా రవాణా చేసిన పాన్ షాపులలో, ఇతర షాపులలో అమ్మిన విక్రయించిన వెంటనే డయల్ 100 లేదా నార్కటిక్స్ బ్యూరో టోల్ ఫ్రీ నెంబర్ 1908కు సమాచారం అందించాలని, చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని తెలిపారు.సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.పోలీస్ సిబ్బంది, డాగ్ స్క్వాడ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

**ప్రజాపక్షం/బెజ్జంకి:**మండల పరిధిలోని గూడెం గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ లక్ష్మణ్ ,బెజ్జంకి గ్రామానికి చెందిన కత్తి మల్లయ్య ఇటీవల మరణించగా సోమవారం మానకొండూర్ నియోజకవర్గ మాజీ ఎంఎల్ఏ రసమయి బాలకిషన్ బాధిత కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వీరి వెంట బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షులు పాకాల మహిపాల్ రెడ్డి,నాయకులు లక్ష్మణ్,శ్రీనివాస్ గుప్తా, బండి రమేష్,హనుమాండ్ల లక్ష్మారెడ్డి,ఎల శేఖర్ బాబు పాల్గొన్నారు.

## గ్రామ శివారు హద్దులు నిర్ణయించాలి

### ప్రజావాణిలో వినతి పత్రాన్ని అందజేసిన గ్రామస్తులు

**ప్రజాపక్షం/బెజ్జంకి:** మండల పరిధిలోని గుండారం గ్రామానికి సంబంధించి గ్రామ శివారు హద్దులు నిర్ణయించాలని కోరుతూ సోమవారం సిద్దిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ప్రజావాణి కార్యాక్రమంలో గ్రామస్తులు వినతి పత్రాన్ని అందజేశారు.అంతే కాకుండా గ్రామంలోని ప్రభుత్వ భూమి పరిరక్షణ కోసం అర్హులకు కేటాయించిన వారిలో అనర్హులు ఎక్కవ ఉన్నారని తెలిపారు.సంబంధిత శాఖ ఉన్నతాధికారులు గ్రామంలో క్షేత్ర స్థాయిలో విచారణ జరిపి అర్హులైన వారికి కేటాయించాలని గ్రామస్తులు కోరారు.ఈ కార్యక్రమంలో సాన వేణు,బాబు తదితరులున్నారు.

## రైతులకు సరిపడ యూరియా సరఫరా చేయాలి

### రైతులతో కలసి బిఆర్ఎస్ నాయకులు ధర్నా

**ప్రజాపక్షం / హుస్నాబాద్ :** హుస్నాబాద్ నియోజకవర్గంలో రైతులకు సరిపడ ఎరువుల ను వెంటనే సరఫరా చేయాలని డిమాండ్ చేస్తు సోమవారం బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు రైతులతో కలిసి పట్టణంలోని గ్రోమర్ ఎరువుల దుకాణం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ ఎస్ అధికార ప్రతినిధి ఐలేని మల్లి కార్జున్ రెడ్డి మాట్లాడుతూ హుస్నాబాద్ ప్రాంతంలో వరి నాట్లు మొదలైన దాదాపు నెల గడుస్తున్న రైతులకు సరిపడ ఎరువుల ప్రభుత్వం సరఫరా చేయడం లేదని అగ్రహం వ్యక్తం చేశారు. హుస్నాబాద్ నియోజకవర్గంలోని ఎన్ని ఎకరాల వరి సాగులో ఉంటుంది ఎన్ని మెట్రిక్ టన్నుల ఎరువుల అవసరం ఉంటుందో వ్యవసాయ అధికారుల వద్ద వివరాలు తీసుకుని ప్రభుత్వం ఎరువులను సరఫరా చేయాలని డిమాండ్ చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం రైతలను ప్రతి ఏటా రైతలకు ఎరువులను అందించడంలో పూర్తిగా విఫలం చెందిందని అరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఎరువుల కొసం లైనులో చెప్పుల పెట్టె అలవాలటు తప్పని పరిస్థితి ఏర్పడిందని అగ్రహం వ్యక్తం చేశారు. సిపిఎం నాయకులు జి . శివ రాజ్, మేకల వికాస్, రైతులు పాల్గోన్నారు.

## చక్రదర్‌గౌడ్ రాజీనామాతో సిద్దిపేట కాంగ్రెస్‌లో దరిద్రం పోయింది

### సిద్దిపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అత్తు ఇమామ్




**ప్రజాపక్షం/ సిద్దిపేట :** నీచమైన చరిత్ర కలిగిన చక్రదర్‌గౌడ్ ఫైటర్ కాదని..చీటర్ అని సిద్దిపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అత్తుఇమామ్ అన్నారు. చక్రదర్‌గౌడ్ రాజీనామతో సిద్దిపేట కాంగ్రెస్‌లో దరిద్రం పోయిందని విమర్శించా రు. సోమవారం సిద్దిపేట కాంగ్రెస్ క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ నేతలు ఆలకుంట మహేందర్, సాకి ఆనంద్, ముద్దం లక్ష్మి , బొమ్మల యాదగిరి,మార్క సతీష్, కలిమొద్దీన్‌తోకలసి ఏర్పాటు చేసిన సమావేశంల ఆయన మాట్లాడారు. కాంగ్రెస్‌లో కనీస సభ్యత్వం లేని చక్రదర్‌గౌడ్‌తో పార్టీకి చేసిన లాభం లేదన్నారు. కాంగ్రెస్‌లో మరో కుంపటి పెట్టి గ్రూపులను ప్రోత్సహించారన్నారు. ఆర్టీఐ పెడుతూ పెద్దపెద్ద వ్యాపారులు బెదిరించి వారివద్ద డబ్బులు తీసుకున్నారని ఆరోపించారు. ఈవిషయం మైనంపల్లి హన్మంత్‌రావు దృష్టికి వెళ్లటంతో పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లాడని దీంతో రెండు,మూడురోజుల్లో పార్టీ నుండి సస్పెండ్ చేస్తారని తెలియటంతో ముందుగా చక్రదర్‌గౌడ్ రాజీనామా చేశారన్నారు. ఉద్యోగ,ఉపాధి కల్పిస్తామని నమ్మించి ఉద్యోగాల పేరిట నిరుద్యోగుల నుండి పెద్దమొత్తంలో డబ్బులు దోచుకున్నారన్నారు. కాంగ్రెస్‌లో గ్రూపులు, వర్గాలు ఉండవద్దని అందరిని కలుపుకొని పోవాలని ఉద్దేశ్యంతో కాంగ్రెస్ బలోపేతానికి కృషిచేస్తున్న నాయకుడు మైనంపల్లి హన్మంత్‌రావుపై విమర్శించటం తగదన్నారు. మైనంపల్లి హన్మంత్‌రావును విమర్శించే స్థాయి చక్రదర్‌గౌడ్‌కు లేదన్నారు. రోజుకో పార్టీ మారుతున్న చక్రదర్‌గౌడ్‌ను ప్రజలు ఏవ్వరు నమ్మరన్నారు. చక్రదర్‌గౌడ్ బిఆర్ఎస్, మాజీ మంత్రి హరీష్‌రావుకు కోవర్టుగా పనిచేశారన్నారు. ఈకార్యక్రమంలో సినియర్ కాంగ్రెస్ నేతలు గంప మహేందర్‌రావు, పయ్యావుల ఎల్లం,రియాజ్, తప్పెట శంకర్, గయాసోద్దీన్, అజ్మత్, సాయి ప్రతాప్, రజని, కవిత తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలి

**ప్రజాపక్షం/వెల్దుర్తి:**ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు మహా సంపర్క్ ఘర్ ఘర్ తిరంగా ప్రచారంలో భాగం ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలని మెదక్ జిల్లా బిజెపి నాయకులు హనుమాద్రి శ్రీధర్ గౌడ్ తెలిపారు. వెల్దుర్తి జిల్లా పరిషత్ హై స్కూల్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, భారతదేశ స్వాతంత్య్ర అమృతోత్సవాల సందర్భంగా ఆగస్టు 13 నుండి 15 వరకు ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయమని ప్రజలను ప్రోత్సహించే ఒక మంచి కార్యక్రమం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలలో దేశభక్తి భావాన్ని పెంపొందించడం మరియు జాతీయ జెండా పట్ల గౌరవాన్ని పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది అని ఘర్ ఘర్ తిరంగా అంటే ప్రతి ఇంటిపై జెండా ఎగరవేయడం, మహా సంపర్క్ అంటే పెద్ద ఎత్తున సంపర్కం లేదా ప్రజలతో సంబంధాలు ఏర్పరచుకోవడం అని అర్థం ఆయన తెలిపారు. ఈ ప్రచారంలో భాగంగా, ప్రజలు తమ ఇళ్ళపై జెండాలను ఎగురవేయడమే కాకుండా, సోషల్ మీడియాలో జెండాతో తమ ఫోటోలను కూడా పంచుకోవాలని ఆయన కోరారు.

## దొంగ ఓట్ల చేరికతోనే బిజెపి గెలుపు

**ప్రజాపక్షం/పటాన్‌చెరు :**దేశ వ్యాప్తంగ ఉన్న దొంగ ఓట్లు తొలగించాలని గొంతెత్తిన పార్లమెంటు ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఎం.పి ప్రియాంక గాంధీని ఆరెస్టు చేయడం అప్రజాస్వామికమని మెదక్ పార్లమెంటు ఎన్నికల్లో ఇలాంటి దొంగ ఓట్ల చేరిక తోనే బీజేపీ గెలుపు అక్రమ అరెస్టులు రాజ్యాంగ ఉల్లంఘన అని దేశ వ్యాప్తంగా ఉన్న దొంగ ఓట్లను తొలగించాలని డిమాండ్ చేస్తూ పటాన్చెరు తహసీల్దార్ కు వినతి పత్రాన్ని పటాన్చెరు పట్టణ కాంగ్రెస్ కమిటీ సంగారెడ్డి జిల్లా ఐఎన్టీయుసి అధ్యక్షులు కొల్కురి నరసింహ రెడ్డి పటాన్చెరు పట్టణంలో స్థానిక తహసీల్దార్ రంగారావుకు సంగారెడ్డి జిల్లా ఐఎన్టియుసి పటాన్చెరు పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కోల్కూర్ నర్సింహా రెడ్డి ఇచ్చారు. అనంతరం వీరు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా బిజెపి ప్రభుత్వం తన అధికారాన్ని అడ్డం పెట్టుకొని గత పార్లమెంటు ఎన్నికల్లో గెలుపొందడానికి అనేకమైన అక్రమాలను చోటుచేసుకుందన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి మాజీ కార్యదర్శి మతీన్ ,మాజీ సర్పంచ్ సంజీవరెడ్డి, పట్టణ ఉపాధ్యక్షులు యువరాజ్ రతన్ సింగ్ రాజు శ్రీనివాస్ అంబదాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి సమస్యలను సత్వరం పరిష్కరించాలి



**ప్రజాపక్షం/ సిద్దిపేట :** ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించేందుకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ హైమావతి అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంపై జిల్లాలో నలుమూలల వచ్చిన ప్రజల నుండి వారి సమస్యలపై ఆర్జీలను స్వీకరించారు. ఈసందర్భంగా కలెక్టర్ హైమావతి మాట్లాడుతూ జిల్లా యంత్రాంగంపై పూర్తి విశ్వాసంతో ప్రజావాణి కార్యక్రమం ద్వారా తమ సమస్యలు పరిష్కారమవుతాయని ఎంతో ఆశతో ప్రజలను వస్తారని,వారి ఆశలను వమ్ము చేయకుండ సాధ్యమైనంత త్వరగా సమస్యలు పరిష్కరించేందుకు అధికారులు చొరవ చూపాలన్నారు. ప్రజావాణి సమస్యలను నిర్లక్ష్యం చేయవద్దన్నారు. వివిధ సమస్యలపై 131 ఆర్జీలను ప్రజల నుండి అధికారులు స్వీకరించారు. ఈకార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, డిఆర్ఓ నాగరాజమ్మ. జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హోటళ్లను తనిఖీ చేసిన ఫుడ్‌సేఫ్టీ అధికారులు

**ప్రజాపక్షం /హుస్నాబాద్:**సిద్దిపేట జిల్లా ఫుడ్‌సేఫ్టీ అధికారి జయరాం తమ సిబ్బందితో సోమవారం హుస్నాబాద్ పట్టణంలో పలు హోటల్ల తనిఖీ చేశారు. హోటల్ల లోని వంటలలో ఉపయోగించే అహరపదార్థలను గడువు ముగిసి డాల్లనూనేలను వాడవద్దని యజమానులకు సూచించారు. తయారు చెసిన వంటలపై మూతలు పెట్టాలని నూనెలను ఎన్నిరోజులకు ఒకసారి తీసివేస్తారని ప్రశ్నించారు. వారు మూడు రోజలకు ఒక మార్చుతామని తెలుపగా ప్రతి రోజు మార్చలని అవసరం మేరకే వినియోగించాలని సూచించారు. బగార రైస్‌లో కలిపే రంగులకు వాడవద్దని కొరారు. పలు రకాల పిండి వంటలను శాంపిల్లను సేకరించారు. వంటల్లో కొవ్వు నూనెలను నాసిరకం అయిల్ వాడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మరో నెల రోజుల్లో వస్తామని తెలిపారు.


## హరీశ్‌రావుకు ఆహ్వాన పత్రిక అందజేత



**ప్రజాపక్షం/నిజాంపేట్:**నిజాంపేట మండల పరిధిలోని చల్మెడ గ్రామ తాజా మాజీ ఎంపిటీసీ నంద్యాల బాల్‌రెడ్డి కూతురు నికిత వివాహానికి హాజరుకావాలని సోమవారం మాజీ మంత్రివర్యులు సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు, అలాగే మాజీ ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి,లకు వివాహ ఆహ్వాన పత్రిక అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నంద్యాల సుస్మిత,మణిత్ రెడ్డి, మాజీ ఎంపిటిసి చంద్రశేఖర రావు, మాజీ సర్పంచ్ కేతావత్ సుభాష్, పాల్గొన్నారు.

## ప్రజావాణిలో 66 దరఖాస్తుల స్వీకరణ

### మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**ప్రజాపక్షం/మెదక్ :**ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు చిత్తశుద్ధితో వ్యవహరించాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్‌అన్నారు. సోమవారం కలెక్టరేట్ ప్రజావాణి హాల్ నందు అదనపు కలెక్టర్ నగేష్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య ఇతర జిల్లా అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమానికి కలెక్టర్ హాజరై వివిధ సమస్యలపై ప్రజలు అందించిన భూ సమస్య 36, ఇందిరమ్మ ఇండ్లు 10 ఇతర సమస్యలు 20 మొత్తం 66 దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వివిధ సమస్యలపై ప్రజలు అందించిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హతలకు అనుగుణంగా ప్రభుత్వ సంక్షేమ పథకాల అందించడంలో చిత్తశుద్ధితో పనిచేయాలని వారి సమస్యలపై తక్షణం స్పందించి లబ్ధిదారులకు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.